తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# రూ.10లక్షలు విలువచేసే ఎర్రచందనం స్వాధీనం

-రూ.5లక్షలు విలువచేసే వాహనం స్వాధీనం



తొట్టంబేడు,జూన్ 28 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి అటవీక్షేత్రాధికారి కార్యాలయ పరిధిలో సుమారు రూ.10లక్షలు విలువచేసే ఎర్రచందనం దుంగలతోపాటు రూ.5లక్షలు విలువచేసే బొలేరో జైలో వాహనంను స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి డిఎఫ్ఒ సతీష్ తెలిపారు. శ్రీకాళహస్తి క్షేత్రాధికారి కార్యాలయంలో ఎఫ్ఆర్ఒ పి.లోకేష్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంంలో గురువారం రాత్రి రాజీవన్‌నగర్ వద్ద ఉన్న జగనన్న ఆలయం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీచేస్తుండగా తమకు సమాచారం అందిన సమాచారం మేరకు అనుమానాస్పదంగా వస్తున్న మహేంద్ర జైలో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రూ.10లక్షలు విలువచేసే 17ఎర్రచందనం దుంగలు ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకుని వాహనాన్ని నడుపుతున్న తిరువళ్ళూరు తాలూకా గుమ్మిడిపూడి సూరపూండికి చెందిన కవియరసుమోహన్(29)ను అదుపులోకి తీసుకున్నామని డిఎఫ్ఒ సతీష్ తెలిపారు. ఈ ఎర్రచందనం దుంగలు కెవిబిపురం పంచాయతీ కాట్రపల్లి నుంచి వస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తిరుపతిలోని ఎర్రచందనం కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. తలకోన, భాకరాపేట అటవీ ప్రాంతంలో ఇదేవిధంగా ముందస్తు సమాచారం ఉందని అక్కడ ఇప్పటికే తలకోన, భాకరాపేట అటవీ ప్రాంతంలో ఇదేవిధంగా ముందస్తు సమాచారం మేరకు అక్కడ ఇప్పటికే పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అటవీ ప్రాంతంలో దాదాపు కొంతమంది పోలీసులతో వారానికి రెండు రోజుల ఎక్కడెక్కడ ఎర్రచందనం తరలిస్తున్నారని సమాచారం ఉందో ఆప్రాంతాలను గుర్తించి కూంబింగ్ నిర్వహించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని ముఖ్యంగా పీలేరు, పలమనేరు ప్రాంతాల నుంచి ఎక్కువగా ఎర్రచందనం తరలిపోతుందని దీన్ని అరికడుతామన్నారు. సమావేశంలో ఎఫ్ఆర్ఒ లోకేష్‌తో పాటు, సబ్ డిఎఫ్ఒ జ్ఞానప్రకాష్‌రావు, డిఆర్ఒ రామకృష్ణ, బీట్ అధికారులు పురుషోత్తం, వెంకటరమణ ఇతరులు పాల్గొన్నారు.

# పట్టణ, గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నం

-ప్రబలుతున్న అతిసారం,డయేరియా
-శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి తీరుపై డిసిహెచ్‌ఎస్ సీరియస్



కాట్రపల్లి దళితవాడలో పర్యటిస్తున్న ఆర్డీవో

శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గం పుణ్యక్షేత్రం. ఇక్కడకు నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. మున్సిపాలిటికేమో కౌన్సిల్ లేదు, గ్రామాల్లో సర్పంచ్‌లున్నా పంచాయతీలకు నిధుల్లేవు. వచ్చిన నిధులు ప్రభుత్వం విద్యుత్ బిల్లులకు సర్దుబాటు చేసింది. గ్రామాల్లో సర్పంచ్‌లున్నా పెత్తనం వాలంటీర్లకు అప్పగించారు. దాంతో మురుగునీటి కాలువల్లో సిల్టు ఎత్తే దిక్కులేదు. మంచినీటి నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేద్దామంటే కాసుల్లేదు, తత్ఫలితంగా నేడు తిరపతి జిల్లాలోని తూర్పు నియోజకవర్గాల్లో 'అతిసారం' చోటు చేసుకుంది. వైద్యాధికారులు నీటిని కాచి తాగమంటున్నారు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోమంటున్నారు. ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి సీరియస్ అయ్యారు. దేశం అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు, అలాంటి గ్రామాలను ఐదేళ్ళ పాటు పాలకులు నిర్లక్ష్యం చేసారు. కొత్త వ్యవస్థలంటూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసారు. గ్రామాల్లో సర్పంచ్‌లను ఎన్నుకోవాల్సిన ప్రజలను పక్కన పెట్టి పాలకులు అన్ని పంచాతీలను ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎంపిక చేసారు. ఇదో వ్యాపారం లా సాగింది. ఇక గ్రామాన్ని పరిపాలించాల్సిన సర్పంచ్‌ల స్థానంలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులంటూ కొత్త వ్యవస్థలను రూపొందించారు. సాధారణంగా ఏకగ్రీవంగా ఎంపికయ్యే గ్రామాలకు ప్రోత్సహాక నిధులు లక్షల్లో వస్తాయి. కానీ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.కానీ ఒక్క పంచాయతీకి కూడా ప్రోత్సహాకం రాలేదు. సర్పంచ్‌లుగా ఎంపికైన వారు సుమారు నాలుగేళ్ళు కావస్తున్నా ఇప్పటి వరకు గ్రామంలో ప్రజలకు తెలియదంటే అతిశయోక్తి కాదేమో?, కానీ పరిపాలించుటకు కాసు ల్లేదు, అది. కారా ల్లేదు. ప్రభుత్వం అందించే నిధులు ప్రభుత్వమే కరెంటు బిల్లులకంటూ సర్దుబాటు చేసేసుకుంది. మరి సర్పంచ్ ఏం చేస్తారు? దిష్టిబొమ్మల్లా మారారు. కాలువలు శుభ్రం చేస్తామంటే దెబ్బతిన్న కాలువలను మరమ్మతులు చేద్దామంటే చేతిలో కాసుల్లేదు. పంచాయతీల్లో నిధుల్లేదు. ఇక మంచినీటిని అందించుటకు ప్రయత్నిస్తామంటే క్లోరినేషన్ చేయటానికి చిల్లిగవ్వ లేదు. ఫలితంగా గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. పారిశుద్యం లోపించటంతో దోమల బెడద పెరిగింది. ఇక గ్రామాల్లో 'అతిసారం' రాజ్యమేలుతుంది.వ్యాధి సోకి ఆసుపత్రికి వెళితే అక్కడ మందులకొరత, కార్పొరేట్‌ఆసుపత్రులకు వెళ్ళాలంటే పేదవారి చేతిలో పైసల్లేవు. ఇలా పేదలు అవస్థలు పడుతున్నారు.

**మున్సిపాలిటిలో కాలువల ఆక్రమణలు:**

మున్సిపాలిటిలో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది.పురాతన కాలం నాటి కాలువలు అదుపులేక ఆక్రమణలకు గురయ్యాయి. ఎన్ని సార్లు ఆక్రమణలు తొలగించినా మళ్ళీ మళ్ళీ ముందుకు వస్తున్నారు, కాలువల మీద నిర్మాణాలు వచ్చాయి. కాలువలు తీయటానికి అవకాశం లేకుండా ఉంది. దాంతో కాలువలతో దోమల బాధ పెరిగింది. దాంతో అతిసారం పెరుగుతుంది. ఇటీవల పట్టణంలోనూ చిన్నారులు అతిసారం బారిన పడి ఆశువులు బాసిన సంఘటనలు లేకపోలేదు.అయితే ఎందుకో మున్సిపల్ పరిధిలో కూడా కనీసం బ్లీచింగ్ చల్లే పరిస్థితి లేదు. వార్డుల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే ప్రజాప్రతినిధులు వార్డుల్లో లేదు.దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. గురువారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని పరిశీలించినన జిల్లా వైద్యాధికారి అసహనం వ్యక్తం చేసారు. ఇక్కడ అతిసారం సోకిన వారిని వైద్యసదుపాయాల గురించి వాకబు చేసారు. సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# డయేరియాతో రెండేళ్ళ చిన్నారి మృతి!

వైద్యంపై స్పందించిన డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీహరి
- పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి : ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి



చిన్నారి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

కేవీబీ పురం, జూన్ 28 ప్రభాతవార్త: డయేరియతో చిన్నారి మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం కాట్రపల్లి దళితవాడలో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కాట్రపల్లి గ్రామానికి చేరుకున్నారు. అదే విధంగా డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీహరి, వైద్య బృందం కాట్రపల్లి చేరుకున్నారు. మృత్యువాత పడ్డ దుష్యంత్ కామాక్షమ్మ కుమార్తె దర్శిని(2) సంవత్సరాల చిన్నారిని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం డయేరియాతో ఉన్నప్పుడు స్థానికంగా కేవీబీ పురం మండల కేంద్రంలో ఓ ఆర్ఎంపీ వైద్యుడు చిన్నారికి హిమాలయ ఎల్ఐవీ డాట్ 52 వంద శాతం కలిగిన ఆయుర్వేదిక సిరప్ ఇవ్వడంతోనే చిన్నారి కండిషన్‌కి డీఎంఅండ్‌హెచ్‌వో నిర్ధారించారు. చికిత్స కేంద్రాన్ని సైతం ఎమ్మెల్యే ఆదిమూలం, డీఎంఅండ్‌హెచ్‌వో పరిశీలించారు. దళితవాడ గ్రామస్థుల సూచనల మేరకు మెడికల్ క్యాంపు సచివాలయంలో కాకుండా దళితవాడలోనే ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించడంతో వెంటనే మెడికల్ క్యాంపు దళితవాడలోనే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మృత్యువాత పడ్డ చిన్నారిని ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శిస్తున్న సమయంలో చిన్నారి తల్లి కామాక్షమ్మ స్పృహ తప్పి పడిపోవడంతో స్పందించిన డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీహరి వెంటనే స్పందించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా మృత్యువాత పడ్డకుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న తాగునీటి ట్యాంకులను శుభ్రపరచి మరమ్మతుకు గురైన పైపులైన్లను మరమ్మతు చేసి సురక్షితమైన తాగునీరును ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పది రోజుల పాటు వైద్య శిబిరాన్ని కొనసాగించి 24 గంటలు వైద్యాధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు, మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. కఠారి కుమార్‌కు సూచించారు. కాట్రపల్లి గ్రామంతో పాటు మండలంలో ఎక్కడైనా ఇటువంటి సమస్యలు పునరావతమైతే కఠిన చర్యలు తప్పవనఇ అధికారులను హెచ్చరించారు. అదే విధంగా పంచాయతీ శాఖ అధికారులు గ్రామంలో ఉండి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో రెడ్డయ్యను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ కన్వీనర్ రామాంజులనాయుడు, జిల్లా అధ్యక్షుడు(రైతు విభాగం) కనపర్తి గోపినాథ్‌రెడ్డి, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి సురేష్‌రెడ్డి, సత్యవేడఉ నియోజకవర్గ యువత అధ్యక్షులు లక్ష్మీపతిరాజు, తిరుపతి జిల్లా పాల ఏకిరి సాధికారిక కన్వీనర్ వెంకట కృష్ణయ్య, సత్యవేడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మరో దళితవాడలో ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో నోడల్ ఆఫీసర్ డా. తేజస్విని, మిడిల్ ఆఫీసర్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**దళితవాడలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి - ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి**

డయేరియతో మృతి చెందిన బాలికకుటుంబాన్ని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ రవిశంకర్‌రెడ్డి సందర్శించారు. ఆర్డీవో మృతి చెందిన బాలిక కుటుంబాన్ని పరామర్శించి డయేరియ సోకకుండా పరిసరాలను పరిశీలించి ఆరోగ్య వైద్య సేవలు అందించాలని పారిశుధ్యం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈవోపీఆర్ దయాకర్‌ను సూచించారు. ఆర్‌వో వాటర్‌ను తక్షణ అందిస్తున్నామని పెంచలయ్య ఆర్డీవో తెలిపారు. ఆయనతో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం యాదవ్, పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ మెడలో బంగారు చైను చోరీ!



తవణంపల్లె, జూన్ 28 ప్రభాతవార్త: సినీ పక్కీల్లో మహిళ మెడలో బంగారు చైను చోరీ చేసిన సంఘటన మండలంలోని కామాలూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంభందించి స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ అమీర్ కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని కామాలూరుకు చెందిన స్వర్గీయ ఆంజనేయులురెడ్డి భార్య కె.చంద్రకాంతమ్మ (75) గ్రామంలో ఇంటి వద్ద ఒంటరిగా వుంటోంది. ఈనేపథ్యంలో శుక్రవారం ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వద్ద తచ్చాడుతూ సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో దాహంగా వుందని త్రాగునీరు ఇవ్వాలని చంద్రకాంతమ్మను కోరారు.దీనితో ఆమె త్రాగునీరు ఇచ్చేందుకు ఇంటిలోకి వెళ్ళింది. ఇదే అదునుగా భావించి ఒక వ్యక్తి చంద్రకాంతమ్మ మెడలోని సుమారు 26 గ్రాముల బంగారు చైనును లాక్కొని సిద్దంగా వున్న పల్సర్ మోటార్ వాహనంలో సరకల్లు వైపు పరారయ్యారు. మెడలోని బంగారు చైనును బలవంతంగా లాక్కోవడంతో బాధితురాలు చంద్రకాంతమ్మ గట్టిగా కేకలు వేయడంతో గ్రామస్థులు, బంధువులు అక్కడకు చేరుకుని దొంగల వెంట బడ్డారు. అయితే వారు అచూకీ తెలియకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు చిత్తూరు డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, చిత్తూరు రూల్ సీఐ రవిశంకర్‌రెడ్డి, స్థానిక ఇన్‌చార్జి ఎసై రామ్మోహన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ అమీర్‌లు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని జరిగిన విషయంపై విచారించారు. అలాగే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాటు ప్రత్యేక బృందాల ద్వారా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అమార్ తెలిపారు.

# పింఛన్ పండక్కి సర్వం సిద్ధం



కోట, జూన్ 28 ప్రభాతవార్త: చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము పెంచడంతో పాటు ఇంటి వద్దే పంపిణీ చేస్తామని స్పష్టంగా చెప్పారు. ఆయన మాటల్ని నమ్మిన అవ్వాతాతలు ఆయనకు జైకొట్టారు. ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచుతూ రెండోసంతకం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత జూలైలో మొదటిసారిగా పెంచిన పింఛన్లను పంపిణీ చేయబోతున్నారు. మొత్తం 27 రకాల పింఛన్లు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వృద్ధులు, వితంతువులు, చేనేత, చర్మకారులు, ఒంటరి మహిళ, మత్స్యకారులు, కల్లుగీత కార్మికులు, డప్పు కళాకారులు, హెచ్ఐవి బాధితులకు రూ.3 వేలు నుంచి రూ.4 వేలు, ముందుగా ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు పెంచి వెయ్యి రూపాయలు కలిపి మొత్తం రూ.7 వేలు ఇవ్వనున్నారు. దివ్యాంగులు, కుష్టు వైకల్యం ఉన్న వారికి రూ.3 వేల నుంచి రెండు రెట్లు ఎక్కువగా రూ.6 వేలు ఇవ్వనున్నారు. కిడ్నీ, కాలేయం, గుండెమార్పిడి, దయాలసిస్, ఇతర బాధితులకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు అందజేస్తారు. పక్షపాతంతో మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ఇవ్వనున్నారు. గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా పంపిణీ చేయడానికి అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. పలు ప్రాంతాల్లో పరికరాల కొరత ఎక్కువగా ఉంది. చిన్న చిన్న మరమ్మతులు అయితే సరి చేసుకోవడానికి అవకాశం ఉన్నా కొన్ని పూర్తిగా పనిచేయకపోవడంతో పింఛన్ల పంపిణీకి ప్రతిబంధకం అయ్యే అవకాశం ఉంది. వైసీపీ హయాంలో వాలంటీర్లకు చరవాణి, ముఖ ఆధారిత కనుపాపతో క్రోడీకరించడం, చేతి వేలిముద్ర ద్వారా పంపిణీ చేసేవారు. 2019లో వాటిని సరఫరా చేశారు. ఇప్పటికే ఐదేళ్ల అవుతుండటంతో కొన్ని పూర్తిగా పనిచేయడం లేదు. యాప్‌లో వేసుకున్నా కొన్ని సపోర్టు చేయడం లేదు. మొదటి నెలలో సచివాలయంలో వేగంగా పంపిణీ చేసినా అక్కడే పలువురు సచివాలయ సిబ్బంది కూర్చొని వేరే పనులు చేస్తూ పూర్తి చేశారు. జూలై నెల నుంచి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలంటే ప్రతి ఒక్కరి వద్ద పరికరాలు సక్రమంగా పనిచేయాల్సి ఉంటుంది. ఇంకా సమయం ఉండటంతో ఆలోగా పనిచేయని వాటిని పూర్తిస్థాయిలో బాగు చేస్తే పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది.

**భూహక్కు పత్రాల రద్దుపై రైతులు హర్షం:**

గత జగన్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటంగా అమలు చేసిన శాశ్వత భూహక్కు, భూరక్షణ పథకం రీసర్వే అభాసుపాలైంది. వందేళ్ల తర్వాత భూ సరిహద్దులను పక్కాగా నిర్ణయిస్తామంటూ ఉపన్యాసాలతో ఊదరకొట్టి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత జగన్ మూటగట్టుకున్నారు. పథకం నిర్వహణ, రీసర్వే తీరుపై క్షేత్రస్థాయిలో తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రజల భూచర ఆస్తులపై సైతం జగన్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించిందని రైతులు ఆరోపిస్తున్నారు. గతానికి భిన్నంగా పట్టాదారు పాస్ పుస్తకాలపై ముద్రించిన ప్రభుత్వ రాజముద్రను సైతం తొలగించి భూహక్కు పత్రాల పేరుతో పంపిణీ చేసిన పట్టాలపై జగన్ నవరత్నాల బొమ్మలు వేయడంపై సర్వత్రా ఆందోళన కలిగించింది. తొలి ఆఖరు పేజీలలోనే కాదు.. ప్రతి పేజీలోను సదరు బొమ్మలు దర్శనమివ్వడంపై ప్రజాగ్రహం వెల్లడైంది. ప్రజల విన్నపం మేరకు కొత్తగా ఏర్పడిన టీడీపీ కూటమి ప్రభుత్వం భూహక్కు పత్రాలను పూర్తిగా స్వస్తి పలకాలని నిర్ణయం తీసుకోవడం రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ విషయాన్ని ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో ప్రకటించారని రైతులు గుర్తు చేశారు.

# ద్రవిడ వర్సిటీ ప్రక్షాళన దిశగా... సిఎం అడుగులు



ద్రవిడ వర్సిటీ

కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త : ద్రవిడ విశ్వవిద్యాలయాన్ని భ్రష్టు పట్టించారని వర్సిటీని ప్రక్షాళన చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పంలో ప్రకటించిన మూడు రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ద్రవిడ విశ్వ విద్యాలయం విసి మధుజ్యోతి రాజీనామా చేయడం విశేష ం. వర్సిటీలో పనిచేస్తున్న 254 మంది తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు సైతం చెల్లించలేని దుస్థితికి ద్రవిడ వర్సిటీ చేరింది. ఇప్పటికే ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన డా॥ వేణుగోపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసి తప్పుకున్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో నియమితులైన ఉపకులపతులు, రిజిస్ట్రార్లను తప్పుకోమని ప్రభుత్వం ఆదేశించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ద్రవిడ వర్సిటీలో అధికార పార్టీతో అంటకాగారనే ఆరోపణలు ఎదుర్కొన్న డా॥ వేణుగోపాల్‌రెడ్డి ఎన్నికల కౌంటింగ్‌కు పదిరోజుల ముందు వర్సిటీలో బోధనేతర సిబ్బందికి అంతర్గత బదిలీలు నిర్వహించడం అప్పట్లో చర్చకు దారితీసింది. మరో పక్క ద్రవిడ వర్సిటీకి వైఎస్సార్సీ ప్రభుత్వం మంజూరు చేసిన దాదాపు 7.80కోట్ల స్పెషల్ గ్రాంట్‌లో తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తామని చెప్పి వర్సిటీ పాలకులు వారికి మొండచేయి చూపారు. వర్సిటీలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు అరియర్లు చెల్లించాలని, వచ్చిన స్పెషల్ గ్రాంట్ నిధుల్లోనే వర్సిటీలోని ఓ విభాగంకు చెందిన ఉద్యోగులకు అరియర్లు చెల్లించి కొంతమంది అధికారులు 'పర్సంటేజీ' రూపంలో తమ చేతులు సైతం తడుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. హాస్టళ్లలో భోజనాలు బాగాలేదని విద్యార్థులు ఆందోళన చేపట్టడం, వర్సిటీలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు ఆస్పత్రి పాలుకావడం, పాము కాటుకు గురికావడం వంటి సంఘటనలు అన్నీ ఈ ఐదేళ్లలో చోటు చేసుకున్నాయి. ఉన్నత విద్యావంతుడు అయిన ఆచార్య ఎడ్ల సుధాకర్ అవమానకరరీతిలో ద్రవిడ వర్సిటీ విసి పదవికి రాజీనామా చేసి వెళ్లిపోవడం కూడా వైఎస్సార్సీ పాలనలో జరిగినదే. విద్యార్థులు లేరనే నెపంతో కోర్సులు సైతం రద్దు చేశారు. ఇలా ఐదేళ్లలో వర్సిటీకి ఉన్న పేరు ప్రతిష్టలు దిగజారాయి. దక్షిణాది భాషలు, స ంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఏర్పాటైన దివంగత ఎన్టీఆర్ మానసపుత్రిక ద్రవిడ విశ్వవిద్యాలయంకు 27 ఏళ్ల సుదీర్ఘచరిత్ర ఉంది. ఈ నేపథ్యంలో తన సొంత నియోజకవర్గం కుప్పంలో ఉన్న చిత్తూరు జిల్లాలో ఉన్న ఏకైక విశ్వవిద్యాలయం ద్రవిడ వర్సిటీని ప్రక్షాళన చర్యలు మొదలు కావడంతో ముమ్ముందు వర్సిటీకి మంచి రోజులు రానున్నాయి

# పట్టు వున్న సర్కిల్‌లో పోస్టింగ్ కోసం... ప్రయత్నాలు ముమ్మరం

- సిఐ పోస్టింగ్స్ కోసం అధికార పార్టీ నేతల చుట్టూ ప్రదక్షిణలు

చిత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కీలకమైన పోలీసు శాఖలో పై నుండి కింది స్థాయి పోలీసుల వరకు బదిలీలు తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు బదిలీ అయ్యారు. బదిలీ అయిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐల స్థానాల్లో కొత్తగా బదిలీపై నియమితులైన సిఐలు, ఎస్ఐలు బాధ్యతలు స్వీకరించారు. ఇదే పరిస్థితి చిత్తూరు జిల్లాలోని ఇతర పోలీస్ స్టేషన్లలో నెలకొంది. ఒకటిరెండు రోజుల్లో జిల్లాలో భారీ ఎత్తున పోలీసు అధికారుల బదిలీలు జరుగనున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ నాయకుల చుట్టూ పట్టు వున్న పోలీస్ సర్కిల్స్‌లో ఇన్స్‌పెక్టర్లుగా, పోలీస్ స్టేషన్లలో ఎస్ఐలుగా పోస్టింగ్స్ దక్కించుకోవడానికి పోలీసు అధికారులు ముమ్మరంగా ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇది వరకు ప్రభుత్వంలో అప్పడు అధికారంలో వున్న వైకాపా నేతలు చెప్పినట్లుగా పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించిన ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు వినాల్సివచ్చేది. ఆ మేరకు అప్పటి అధికార పార్టీ నేతలు చెప్పిన విధంగా ప్రతిపక్ష పార్టీకి చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు కేసులు నమోదు చేయించాల్సిన పరిస్థితి వుండేది. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో తెలుగుదేశం పార్టీ నేతలకు అనుకూలంగా వుండే సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలను నియమించుకోవడానికి రంగం సిద్ధం అవుతుంది. ఇప్పటికే ఏ సర్కిల్‌లో ఇన్స్‌పెక్టర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పోస్టింగ్ వేయించుకోవవాలని భావిస్తున్న వారు అధికార పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యేల చుట్టూ ప్రదిక్షిణలు చేస్తూ తమకు ఎలాగైనా పోస్టింగ్ ఇప్పించాలని వేడుకుంటున్నారు. చిత్తూరు జిల్లా అటు తమిళనాడు, ఇటు కర్నాటక రాష్ట్రాలకు సరిహద్దుగా వుండటంతో సరిహద్దు ప్రాంతాల్లోని పోలీస్ సర్కిళ్ళు, పోలీస్ స్టేషన్లలో పోస్టింగ్స్ కోసం మంచి గిరాకీ వుంటుంది. చిత్తూరు జిల్లాలో పెద్ద పోలీస్ సబ్ డివిజన్ చిత్తూరు ఒక్కటే కావడంతో ఇక్కడ డిఎస్పీగా విధులు నిర్వర్తించడానికి ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. చిత్తూరు పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో చిత్తూరు వెస్ట్, చిత్తూరు ఈస్ట్, కల్లూరు సర్కిల్, జిడినెల్లూరు యుపిఎస్, పూతలపట్టు యుపిఎస్‌లు వున్నాయి. చిత్తూరు వెస్ట్, చిత్తూరు ఈస్ట్ సర్కిళ్ళు తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దులో వుండటంతో ఇక్కడ ఇన్స్‌పెక్టర్లుగా విధులు నిర్వర్తించడానికి అత్యధికులు పోటీ పడుతున్నారు. ఇక్కడ పోస్టింగ్ ఇన్స్‌పెక్టర్‌గా పోస్టింగ్ ఎలాగైనా దక్కించుకోవాలని ఒకొక్క సర్కిల్ నుండి ముగ్గురు, నలురుగు అధికారులు పోటీ పడుతున్నారు. అలాగే పలమనేరు యుపిఎస్, గంగవరం రూరల్, గంగవరం అర్బన్ పిఎస్‌లు ఇటు తమిళనాడు, అటు కర్నాటక రాష్ట్రాల సరిహద్దులు కలిగి వుండటంతో ఈ సర్కిళ్ళలో ఇన్స్‌పెక్టర్లుగా విధులు నిర్వర్తించడానికి ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. అలాగే ఈ సర్కిళ్ళ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఎస్ఐలుగా విధులు నిర్వర్తించడానికి సైతం ఎక్కువ మంది పోటీ పడ్తున్నారు. ఇప్పటికే పోస్టింగ్స్ కోసం దృష్టి కేంద్రీకరించిన ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు స్థానిక ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఎలాగైనా పోస్టింగ్ దక్కించుకోవడానికి అన్ని విధాల సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కొంతమంది ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు ఎమ్మెల్యేలతో సన్నిహితంగా వున్న వాని మచ్చిక చేసుకొని వారి ద్వారా ఎలాగైనా అవసరమైన సర్కిళ్ళు, పోలీస్ స్టేషన్లలో పోస్టింగ్ తెప్పించుకోవడానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒకటి రెండు రోజుల్లో చిత్తూరు జిల్లా పోలీసు శాఖలో భారీ ఎత్తున ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐల బదిలీలు జరిగే అవకాశం కన్పిస్తుంది. ఈ మేరకు ఎవరెవరికి బదిలీలు వుంటాయనేది రెండు రోజుల్లో తేలనుంది.

# కొండపై 'తిరునామం' సిండికేట్!

-భక్తులకు నామం దిద్దేవారేదీ గోవిందా!?



తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి: పుణ్యక్షేత్రం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులు నుదుటిన తిరునామం ధరించి ఆలయంలోకి ప్రవేశించేలా చూడాల్సి ఉన్నా నిబంధనలు తుంగలోతొక్కేసారని విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తుల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేలా... భక్తిభావం ఉట్టిపడేలా వైకుంఠమ్ 1,2 క్యూ కాంప్లెక్స్‌ల వద్ద, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల క్యూకాంప్లెక్స్ ముందు, దివ్యదర్శనం కాంప్లెక్స్ వద్ద ఇలా గతంలో శ్రీవారి సేవకులతో టిటిడి తిరునామం ధరింపజేసేవారు. అయితే ఈ ఆచార సాంప్రదాయాలను గత రెండేళ్ళుగా తుంగలో తోక్కేశారు. శ్రీవారి సేవకులు భక్తులకు తిరునామం పెట్టేలా అవసరమైన వస్తువులను దాతలు విరాళంగా ఇచ్చారు. అవన్నీ ఇప్పుడు ఎక్కడ ఉన్నాయనేది తెలియదని కొందరు టిటిడి ఉద్యోగులు చెబుతున్నారు. గతంలో ప్రతి శనివారం టిటిడి ఉద్యోగులు ఖచ్చితంగా సంప్రదాయ దుస్తులు ధరించి,నుదుటిన తిరునామం ధరించి విదులకు హాజరయ్యేవారు. అయితే ఈ సంప్రదాయం రానురాను మరచిపోయారు. నేటికీ కొందరు ఉద్యోగులు ఈ సాంప్రదాయాన్ని పాటిస్తున్నారు. అయితే కొండకు వచ్చిన భక్తులు గోవింద నామస్మరణతోబాటు తిరునామం ధరించాలని నిబంధన ఉంది. కానీ దీన్ని అమలుచేయడంలో టిటిడి వైఫల్యం చెందింది. కొండపై కొందరు నామాలు వేసే హాకర్లు అనధికారికంగా భక్తులకు బలవంతంగా తిరునామం దిద్దడం, వారినుండి 10రూపాయలు నుండి 50రూపాయల వరకు తీసుకుంటున్నారు. ఇదీ తిరుమల ఆలయం ఎదురుగా ఉన్న ఆస్థానమండపం, ఆలయం ముందుభాగం, పాత అన్నదానం కాంప్లెక్స్, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు,సుపథం మార్గం, నారాయణగిరి ఉద్యానవనాల క్యూలైన్లు ప్రాంతాల్లో ఇలా కొందరు హాకర్లు చేతుల్లో నామాల డబ్బాలు పెట్టుకుని డబ్బులు తీసుకుని తిరునామం దిద్దుతున్నారు.ఇలా నామాలు వేసేవాళ్ళు సిండికేట్‌గా మారారనే ఆరోపణలు ఉన్నాయి. టిటిడి నూతన ఇఒగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు భక్తుల సౌకర్యాలు, సేవలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తదనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు నుదుటిన తిరునామం ధరించి దర్శనాలకు వెళ్ళేలా కూడా చూస్తే ధర్మంతోబాటు సంప్రదాయాన్ని పునరుద్దరించిన వారవుతారని భక్తులు, టిటిడి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య మధుజ్యోతి రాజీనామా

**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త :** ద్రవిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి శుక్రవారం తన పదవికి రాజీనామా చేస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులకు రాజీనామా లేఖను పంపారు. అనంతరం వర్సిటీ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ద్రవిడ వర్సిటీలో పనిచేయడం తన అదృష్టంఅని తనకు సంతోషంగా ఉందన్నారు. తనకు వర్సిటీలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముమ్ముందు వర్సిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కాగా ద్రవిడవర్సిటీ విసిగా ఆచార్య మధుజ్యోతి సరిగ్గా ఆర్నెల్లకాలం పాటు పనిచేశారు. గత ఏడాదిడిసెంబర్ 28న బాధ్యతలు చేపట్టిన ఆమె జూన్ 28న రాజీనామా చేయడం విశేషం.

## అమరావతి నిర్మాణంకు లక్ష రూపాయల విరాళం



**కుప్పంరూరల్, జూన్ 28 ప్రభాతవార్త :** రాజధాని అమరావతి నగర నిర్మాణానికి గాను కుప్పంకు చెందిన రిటైర్డ్ సిఐ రాజేంద్రప్రసాద్ నాయుడు, ఆయన సతీమణి హెచ్ఎం అమరజ్యోతిలు తమవంతుగా లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈమేరకు చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు అందజేశారు.

## వ్యక్తి ఆత్మహత్య!

**బంగారుపాళ్యం, జూన్ 28 ప్రభాతవార్త:**



మండలంలోని కెజి సత్రం గ్రామానికి చెందిన హేమాద్రి(37) శుక్రవారం ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మద్యానికి బానిస అయిన హేమాద్రి జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ మల్లప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కారు బోల్తా - ఒకరు మృతి

**బంగారుపాళ్యం, జూన్ 28 ప్రభాతవార్త:** చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి మొగిలి ఘాట్ వద్ద గురువారం రాత్రి కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కేరళకు చెందిన ఆదిత్య(26) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. తిరుపతి నుండి బెంగళూరు వెళ్తున్న కారు ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొని అదుపు తప్పి రహదారి ప్రక్కన బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న ఆదిత్య మృతి చెందగా కారు డ్రైవర్ ప్రవీణ్‌కుమార్, మరో వ్యక్తి ప్రదీప్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

**చిత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడిన 11 మంది వాహనదారులకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమాదేవి 1.10 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ మేరకు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఒక్కొక్కరు 10 వేల రూపాయలు జరిమానా చెల్లించాలని ఆమె పేర్కొన్నారు. చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో మద్యం సేవించి పోలీసులకు పట్టుబడ్డ 11 మంది వాహనదారులకు శుక్రవారం పోలీసులు కోర్టుకు హాజరుపరిచారు. పరిశీలించిన జడ్జి ఉమాదేవి ఒక్కొక్కరికి 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

## ప్రజాసేవకే జీవితం : ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**శ్రీరంగరాజపురం, జూన్ 28 ప్రభాతవార్త:** ఇక తన జీవితం ప్రజాసేవకే అంకితం అని జిడ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ శుక్రవారం తన జన్మదినంను ప్రజల మధ్య నడపుకున్నారు. చొక్కమడుగు గ్రామంలో ఉదయం ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకంను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం దారి పొడవునా కేకలు కట్ చేసి ఎమ్మెల్యే జన్మదినంను ఘనంగా జరుపుకున్నారు. వెలుగు కార్యాలయంలో శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలతో మాట్లాడారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే పిళ్ళారికుప్పంక్రాస్, మర్రిపల్లి, తయ్యూరుల వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కొత్తపల్లిమిట్ట చర్చిలో పాస్టర్ల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం చర్చి ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటి, కొత్తపల్లిమిట్ట తెలుగుదేశం నాయకుడు సూరిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భారీ కేక్‌ను కట్ చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనంతరం నిరుపేదలకు అన్నదానం చేశారు. గుండ్లపల్లిలో త్యాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్‌నాయుడు, నాయకులు గంధమనేని రాజశేఖర్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ గుణశేఖర్, శ్రీధర్ యాదవ్, పుష్పరాజ్, కుమార్, గండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**రామకుప్పం, జూన్ 28 ప్రభాతవార్త** ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ జడ్పీటిసి మునస్వామి కోరారు. శుక్రవారం మండల కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వారు సమావేశమయ్యారు. సిఎం చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా అధికారులు సమన్వయం చేసుకుని మండల అభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామాల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి తగు నివేదికలు అందించాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ ఈశ్వరయ్య, నేతలు సీతాపతి, గంట్లప్పగౌడు, రామూర్తి, విశ్వనాథ్, రఫీ, మనోహర్, అవినాష్, సుబ్రి, బాలరాజు, అమర్ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని బిరుగుండ్లపల్లిలో తెదేపా గాండ్ల తెలికుల సాధికార సమితి సభ్యుడు వేలూరు జగన్నాథం, మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, రాష్ట్ర నేత మునస్వామి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో చలపతి, చిన్నికృష్ణ, జయశంకర్, సుబ్రమణ్యం, రామలింగారెడ్డి, జ్ఞానశేఖర్‌రెడ్డి, మంజునాథరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## పల్లాశ్రీనివాస్ త్వరలో పుంగనూరుకు రాక! : రెడ్డెప్పయాదవ్



**పుంగనూరు, జూన్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసయాదవ్ త్వరలో పుంగనూరులో పర్యటించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని, దేశం నాయకుడు గుర్రం రెడ్డెప్పయాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ను విజయవాడలో కలశారు. ఈసందర్భంగా పార్టీ అధ్యక్షుడిని సత్కరించిన తరువాత, పుంగనూరులో పరిణామాల దృష్ట్యా పర్యటనకు ఆహ్వానించడంతో పల్లా సమ్మతించినట్లు తెలిపారు. రాష్ట్రపార్టీ వ్యవహారాలు, కార్యవర్గ కసరత్తు, జిల్లాల వారిగా ప్రాతినిధ్యం వంటి ప్రాథమిక పనులు పూర్తయిన తరవాత జిల్లాల వారిగా పర్యటనలో పుంగనూరుకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారని రెడ్డెప్పయాదవ్ తెలిపారు. పుంగ నూరులో చల్లా రామచంద్రారెడ్డి నేతృత్వంలో పూర్వవైభవాన్ని చేరుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాజన్నకు దొరికిన పెద్దచేప



**పుంగనూరు, జూన్ 28 ప్రభాతవార్త :** నిత్యం చేపలు పట్టుకుంటూ జీవనం చేస్తున్న హనుమంతరాయదిన్నెకు చెందిన రాజన్నకు శుక్రవారం భారీచేప వలలో చిక్కడంతో ఆయన పంట పండినట్లయింది. యధావిధిగా రాజన్న తన గ్రామానికి సమీపంలోని రంగమ్మ చెరువులో చేపలు పట్టడానికి వలవేయగా, తాను ఇంతకు ముందు ఎన్నడూ చూడనంత పెద్ద చేప వలలో చిక్కింది. దీంతో ఈచేపను ఆయన పుంగనూరు పట్టణంలోనికి తీసుకువచ్చి విక్రయానికి పెట్టారు. రెండుమూరలున్న ఈచేపను చూడడానికి ప్రజలు ఆసక్తిచూపారు. పదికిలోలపైగా బరువున్న ఇంతచేపను చూడడడం ప్రజలకు ఇదే ప్రథమం.

## గంజాయి కేసులో నిందితుడు అరెస్టు!

**పలమనేరు, జూన్ 28ప్రభాతవార్త:** గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడిని పలమనేరు పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో గంజాయి కేసులో ఎ7 నిందితుడిగా ఉన్న విశాకపట్నంకు చెందిన కాశీనాథ్ పరారీలో ఉన్నారని, శుక్రవారం కాణిపాకం క్రాస్ వద్ద అరెస్టు చేసి చిత్తూరు కోర్టులో హాజరుపరచగా 15 రోజులు జుడిషియల్ కస్టడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో ఇది వరకే 6 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్‌ను ఢీకొన్న ఆటో : ఒకరికి గాయాలు

**చౌడేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :** స్కూటర్‌ను ఆటో ఢీకొని ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. చౌడేపల్లి-పరికిదొన ప్రధాన రహదారిలో పరికిదొన వైపు వెళుతున్న స్కూటర్‌ను గడ్డంవారిపల్లి సుద్ధబావివద్ద ప్రయాణీకులను తరలిస్తున్న ఆటో ఢీకొన్నది. ఈ ప్రమాదంలో గడ్డంవారిపల్లికి చెందిన గోపి(40)తలకు బలమైన గాయమైంది. గాయపడ్డ అతన్ని స్థానికుల సహకారంతో 108సిబ్బంది గణేష్, చిట్టిబాబులు మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ గోపి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు తిరుపతి రుయాకు సిఫారసు చేసారు.

## కుప్పం రెస్కో పర్సన్ ఇన్‌చార్జ్‌గా జెసి శ్రీనివాసులు

**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త :** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘ ం (రెస్కో) పర్సన్ ఇన్‌చార్జ్‌గా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న రెస్కో పాలకవర్గం రాజీనామా చేయడంతో రెస్కోకు పర్సన్ ఇన్‌చార్జ్‌గా జెసి శ్రీనివాసులును నియమిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జెసి శ్రీనివాసులు కుప్పం రెస్కో అధికారులతో సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. రెస్కో నిర్వహణ, ఉద్యోగులు, బకాయిలు, విద్యుత్, ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్ల, ఇదివరకు జరిగిన ఉద్యోగ నియామకాలు అంశాలపై జాయింట్ కలెక్టర్ సుదీర్ఘం గా సమీక్ష జరిపినట్లు తెలిసింది. సమావేశంలో రెస్కో ఎండి ప్రభాకర్, ఇతర ఉద్యోగులు

## చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## స్మశాన వాటిక ఆక్రమణను అడ్డుకొన్న గ్రామస్తులు



**చౌడేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :** స్మశాన వాటికను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న వ్యక్తిని అడ్డుకొన్న సంఘటన గురువారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. గ్రామ మాజీ సర్పంచు గంగులప్ప కథనం మేరకు...మండలంలోని పెద్దయల్ల కుంట్ల పంచాయతీ చిప్పిలివారిపల్లి సమీపంలో కానుగమాను ఒలికిలగడ్డ వుంది. అందులో దళిత కుటుంబాలకు చెందిన స్మశాన వాటికపై గ్రామంలోని ఓవ్యక్తికి కన్ను పడిందని మాజీ సర్పంచు గంగులప్ప ఆరోపించాడు. తమ పూర్వీకుల నుంచి స్మశానవాటిక వుందని అయితే కబ్జాదారుడు సమాధులకున్న బండ్లను తొలగించడమే కాకుండా పెద్దపెద్ద చెట్లను అనుమతి లేకుండా నరికేస్తున్నాడనీ, గుర్తించిన దళితకాలనీ వాసులు స్మశాన వాటిక కబ్జాను అడ్డుకొని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

*అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి : మాల మహానాడు*

చిప్పిలివారిపల్లి దళితుల స్మశాన వాటికను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆ సంఘ జిల్లా నాయకుడు మల్లెల మోహన్ అన్నారు. రెవిన్యూ, పోలీసులు అధికారులు చర్యలు తీసుకోక పోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో సిఎం డిప్యూటీ సిఎం చిత్రపటాలు



**పాకాల, జూన్ 28 ప్రభాతవార్త :** కావలివారిపల్లి గ్రామ పంచాయతీ, గ్రామ సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని చిత్రపటాలను అమర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ పొలకల చెంగలరాయలు, వార్డు సభ్యులువిజయ, చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు క్రిష్ణమనేని సావిత్రి, ప్రభాకర్ నాయుడు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు పి. రమణ, జగదీష్, తిమ్మయ్య రమేష్, లక్ష్మీపతి, చంద్రయ్య, శశిధర్, గుణ, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి

**పాకాల, జూన్ 28 ప్రభాతవార్త :** పాకాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి డాక్టర్ మురళీకృష్ణ మండలంలోని సెక్రెటరీలతో, అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ జూమ్ మీటింగ్‌లో డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో మురళీకృష్ణ మాట్లాడుతూ రోగాల ప్రబల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీటి ట్యాంకులను, మురుగు కాలువలను తరచుగా శుభ్రం చేయాలన్నారు. ఎక్కడ నీరు నిలవకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు దోమలు ప్రబలకుండా చూడాలన్నారు. మండలంలోని అధికారులు ప్రజలు వ్యాధులు పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే దగ్గర ఉన్న సచివాలయంలో సెక్రటరీకి, మెడికల్ డిపార్ట్మెంట్ వాళ్లకి తెలియజేయాలన్నారు.

## వోల్టాస్ వాటర్ డిస్పెన్సర్ వితరణ

**పాకాల, జూన్ 28 ప్రభాతవవార్త :** పాకాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మంచి నీటి సౌకర్యం కల్పించడం కోసం పాకాలకి చెందిన బాలాజీ శెట్టి ఉచితంగా వోల్టాస్ వాటర్ డిస్పెన్సర్‌ని డాక్టర్ మురళీకృష్ణకు అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మాలతి, ఫార్మసిస్ట్ వేణు, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌకడీలర్ల సంఘం అధ్యక్షుడిగా వేణుగోపాల్ ఎన్నిక

**కుప్పంరూరల్, జూన్ 28 ప్రభాతవార్త**



కుప్పం మండల ప్రభుత్వ చౌక దుకాణాల డీలర్ల సంఘం అధ్యక్షుడిగా కుప్పంకు చెందిన వేణుగోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో డీలర్ల సంఘం సమావేశం జరిగింది. ఈసందర్భంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మణి, ఉపాధ్యక్షుడిగా యతిరాజులు, కోశాధికారిగా చీలేపల్లి రమేష్, కార్యనిరా వ్రాహక కార్యదర్శిగా కవిత రాణి, సంయుక్త కార్యదర్శిగా కమలేష్, కార్యదర్శిగా మురళిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ మండలంలో చౌక డీలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

## గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## జూలై 1న పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : ఎంపిడిఓ

**చిట్టమూరు, జూన్ 28 ప్రభాతవార్త :**



చిట్టమూరు మండల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జూలై 1వ తేదీన ఉదయం నుంచి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ విఆర్ నాగరాజు తెలిపారు. మండల పరిధిలోని అందరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వివిధ సచివాలయ సిబ్బంది జూలై 1న ఉదయం 6 గంటలకు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఆదేశాలతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నగదు పంపిణీ విషయంలో సంబంధిత సచివాలయ ప్రధాన సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సంక్షేమ కారనయదర్శి, డిజిటల్ అసిస్టెంట్లకు పలు సూచనలిచ్చారు.

## చిట్టేడు ఐటిఐలో బాలికలకు దరఖాస్తులు

**కోట, జూన్ 28 ప్రభాతవార్త :**

కోట మండలం చిట్టేడులోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (బాలికలు)లో రెండో విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అద్దంకి రాజేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 28 నుంచి జూలై 24వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకు నేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వచ్చే నెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేస్తామని చెప్పారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్స్, మెకానిక్ డీజల్, వెల్డర్ కోర్సులు ఉన్నాయని చెప్పారు. ఇంకా ఎవరికైనా సందేహాలు ఉంటే సెల్ నంబర్ 8008583423, 8498066674కు సంప్రదించాలని కోరారు.

## ప్రజా సమస్యలను నా దృష్టికి తీసుకురండి

-పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్

**సూళ్లూరుపేట, జూన్ 28 ప్రభాతవార్త :**



కేకులు కట్ చేయడం, విజయోత్సవ సంబరాలు చేసుకోవడంతోనే సరిపోదని, ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ అన్నారు. శుక్రవారం కోటపోలూరుకు చెందిన యూత్ భారీ కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గంగాప్రసాద్ మాట్లాడుతూ పార్టీని గెలిపించడంలో కష్టపడి పనిచేశారని తన తరపున అందరికీ అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం నెరవేరాలంటే ప్రజలకు అభివృద్ధితో కూడిన పాలన అందజేయాలన్నారు. ఇందుకు తగ్గట్టుగా యువత కష్టపడి తమ పనులు తాము చేసుకుంటూ ప్రజల కోసం కొంతవరకు సమయాన్ని వెచ్చిస్తే తాము నివసించే గ్రామాలతో పాటు రాష్ట్రాన్ని కూడా అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లేందుకు వీలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, శ్రీవాణి, సుధాకర్‌రెడ్డి, గిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం

**సూళ్లూరుపేట, జూన్ 28 ప్రభాతవార్త :**



సూళ్లూరుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ చేసిన ప్రమీలరాణిని పాఠశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఓ కాపులూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 2015 సంవత్సరం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సాంఘికశాస్త్రం చెబుతూ సేవలు అందించిన ప్రమీలరాణి పదవీ విరమణ చేయడం పాఠశాలకు కొంతవరకు లోటు అయినప్పటికీ వాటిని భర్తీ చేసేందుకు మరో ఉపాధ్యాయురాలు వస్తారని అన్నారు. ఆమె చేసిన సేవలను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంఇఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తడలో ఉచిత మెగా క్యాన్సర్ శిబిరం

**తడ, జూన్ 28 ప్రభాతవార్త :**



తడ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వద్ద శుక్రవారం ఉచిత మెగా క్యాన్సర్ పరీక్షల శిబిరంతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూళ్లూరుపేట-షార్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె.ఆదిశేషారెడ్డి ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్, రీసెర్చ్ సెంటర్ వారి సహకారంతో ఈ శిబిరం నిర్వహించారు. 30 మంది 65 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. పెద్దలతో పాటు పిల్లలకు కూడా క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించేలా పలువురు ప్రసంగించారు. ఈ శిబిరానికి మంచి స్పందన వచ్చిందని ఆదిశేషారెడ్డి చెప్పారు. తిరుపతి టాటా ట్రస్ట్‌కు చెందిన రెడ్డి కుమారి క్యాంప్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారని, మహేంద్ర, మెహతాజి, అమరావతి, హేమంత్‌కుమార్, వెంకయ్యబాబు తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గూడూరు, జూన్ 28 ప్రభాతవార్త :**



గూడూరు పట్టణంలోని జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో 1985 - 86 సంవత్సరంలో చదు వుకున్న పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ విద్యార్థుల తరపున గత ఏడాదిలో పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన హర్షవర్ధన్ గెర్షోమ్ యావేష్ అనే విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంతో పాటు బహుమతులను ప్రధానోపాధ్యాయిని భారతి తదితరుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రధానోపాధ్యాయిని తదితరులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను దృష్టిలో ఉంచుకుని ఇదే పాఠశాలలో చదివి ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. చదువుతోనే ఉన్నతి సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ దామోదర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**గూడూరు, జూన్ 28 ప్రభాతవార్త :**

గూడూరు పట్టణంలోని ఎస్‌కెఆర్ ప్రభుత్వ కళాశాల నందు డిగ్రీలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎ, బికాం, బిఎస్సి, మూడేళ్ళ, నాలుగేళ్ళ కోర్సులో చేరుటకు ఏదేని ఇంటర్మీడియెట్ తత్సమానమైన అర్హత గల విద్యార్థినీ విద్యార్థులు అర్హులు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల రాయితీలతో పాటు చక్కని హాస్టల్ వసతి కలదని తెలిపారు. వివరములకు కళాశాల ఆఫీస్ నందు గానీ 9866008662, 9553558613 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సైంటిస్ట్ బీజీ రాజులు కృషితో కెవికె పెరియవరంకు జోనల్ స్థాయిలో రెండు అవార్డులు

**వెంకటగిరి, జూన్ 28, ప్రభాతవార్త**



రాజమండ్రిలో అటారీ జోన్ 10 హైదారాబాద్, డా. వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, కేంద్ర వాణిజ్య పంటల పరిశోధన సంస్థగా రాజమండ్రి వారు సంయుక్తంగా జోనల్ స్థాయి వర్క్ షాపును 3 రోజులు అనగా జూన్ 25, 26, 27 తేదీల్లో రాజమండ్రిలో నిర్వహించారు. ఈ సదస్సులో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో పనిచేస్తున్న 72 కేవీకేల అధిపతులు పాల్గొని, 2023 - 24 సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. వివిధ విభాగాలలో, కేవీకేల పనితీరును పరిశీలించి, కేవీకే పెరియవరంనకు ఉత్తమ, పోషణ తోటల ఏర్పాటు, కొత్త జాతుల కోళ్ల రకాల పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధి, ఉద్యాన విభాగంలో నూతన సాంకేతికతను రైతులకు దిగబడి పెంపు విభాగాలలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా.బి. గోవింద రాజులు అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులను అటారీ హైదరాబాద్ డైరెక్టర్ డా. షేక్ ఎన్. మీరా, జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ, హైద్రాబాద్ డైరెక్టర్ డా. ఆర్ కె. మాధుర్ చేతుల మీదుగా అందుకున్నారు.

## త్యాగానికి ప్రతి రూపం కమ్యూనిజం

**గూడూరు, జూన్ 28 ప్రభాతవార్త :**



త్యాగానికి ప్రతి రూపం కమ్యూనిజం అని చివరి వరకు ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులని జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లయ్య సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో గత మూడు రోజులుగా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాలతో పుట్టుకొచ్చిన పార్టీ నేటికీ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తోందని చెప్పారు. దోపిడికి వ్యతిరేకంగా వర్గ ప్రయోజనాల కోసం నిస్వార్థంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత రాజకీయాలన్నీ డబ్బుతో ముడిపడి ఉన్నాయని తాత్కాలిక ప్రయోజనాలు ఆశ చూపి బూర్జువా పార్టీలు అధికారంలోకి వస్తున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో గూడూరు సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు పట్టణ కార్యదర్శి సురేష్, అడపాల ప్రసాద్, చంద్రయ్య, టి. వెంకట రామిరెడ్డి, గుర్రం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీని గురుకులంలో విద్యార్థినిల జన్మదిన వేడుకలు

**గూడూరు, జూన్ 28 ప్రభాతవార్త :**



గూడూరు పట్టణంలోని ఏపిటిడబ్ల్యూఆర్ మీని గురుకుల పాఠశాల నందు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు శ్యామ్ యాదవ్ దాతృత్వంతో 9 మంది విద్యార్థినిల జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా సామూహిక జన్మదినాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం 9 మంది విద్యార్థినుల చేత భారీ కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్ మాస్టర్ ప్రియాతి మేరీ, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుని పోస్ట్‌కు దరఖాస్తులు చేసుకోండి

**వెంకటగిరి, జూన్ 28 ప్రభాతవవార్త :**

ఏపీఆర్జేసీ బాలుర జూనియర్ కళాశాలలో సంస్కృతం సబ్జెక్టులో అతిథి పద్ధతిలో నియమించేందుకు ఈ నెల 29 లోపల దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శారద బాయ్ చౌదరి తెలిపారు. అర్హత కలిగిన ధృవీకరణ పత్రాలతో 29వ తేది సాయంత్రం నాలుగు గంటల లోపల కళాశాలలో అందజేయాలని ఆమె కోరారు. 8712625075 సెల్ నంబర్‌కు సంప్రదించాలని ఆమె కోరారు.

## లా సెట్‌లో 45 ర్యాంక్ సాధించిన జింక వర్షిని

**వెంకటగిరి, జూన్ 28 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ లా సెట్ న్యాయ శాస్త్ర విద్య ఫలితాలలో వెంకటగిరి బొప్పాపురం వీవర్స్ కాలనీకి చెందిన జింక వర్షిని 45 ర్యాంకు సాధించారు. జిం కా సుబ్బరాయుడు కుమార్తె జింక వర్షిని రాష్ట్ర స్థాయిలో 45 వ ర్యాంకు సాధించిన సందర్భంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేజే ప్రకృతి కుమార్ జింకవర్షినిఅభినందించి మెమోంటోని ప్రదానం చేశారు.

## ఎంపి నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు: నేదురుమల్లి

**వెంకటగిరి, జూన్ 28 ప్రభాతవార్త :**



ఎంపి గురుమూర్తి నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో ఆయన మున్సిపల్ ఛైర్పర్సన్ నక్కా భానుప్రియ కౌన్సిలర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పార్టీకి చెందిన ఎంపి గురుమూర్తి విజయం సాధించడం వల్ల ఆయన నిధులను కూడా నియోజకవర్గంలో ఉపయోగిస్తామని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ బాలయ్య, మాజీ పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర రావు, వైసిపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు ధనియాలరాధా, పూజారి లక్ష్మి, వహదా, నారాయణ, గోపాలకృష్ణ, శ్రీనివవాసులు, సుబ్బారావు, నాయకులు సతీష్, రాజారెడ్డి మురళీకృష్ణ, పాల్గొన్నారు.

## సముద్రాల సులక్షణ పద్మజకు డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి విద్య, జూన్ 28 ప్రభాతవార్త :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో గృహ విజ్ఞాన శాస్త్ర పరిశోధక విద్యార్థిని సముద్రాల సులక్షణ పద్మజాకు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. గృహ విజ్ఞాన శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ. జ్యోతి పర్యవేక్షణలో డయాబెటిస్, మెల్లిటీస్ ఇన్ అర్లీ అడల్ట్స్ డైటరీ మేనేజ్మెంట్ (ఏజ్ గ్రూప్ 22 - 40 ఇయర్స్) అనే అంశంపై నేచురల్ ఫుడ్స్‌ను దాల్చిన చెక్క, గుమ్మడికాయ గింజలు, స్పైరులీన, లక్ష్మణ ఫలం ఆకులు క్రమమైన పద్ధతుల ఉపయోగించి డయాబెటిస్‌ను అదుపు చేయడానికి పరిశోధన చేసి గ్రంథం సమర్పించినందుకు ఎస్. సులక్షణ పద్మజాకు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్‌ను ప్రధానం చేస్తూ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ జీవనజ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ విజ్ఞాన శాస్త్ర ప్రొఫెసర్స్ విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## తిరుమల పవిత్రతను కాపాడతా



తిరుపతి ఎమ్మెల్యే హోదాలో తొలిసారిగా ఆరణి శ్రీనివాసులు శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేకసేవలోపాల్గొన్నారు.

ప్రభాతవార్త-తిరుమల

## శారదాపీఠం ఆక్రమణలు కూల్చివేయాలి

-ఏపిసాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్



**తిరుమల, జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** మఠాలపేరుతో తిరుమలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, అధికార వైసిపితో అంటకాగి నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణం దెబ్బతినేలా శారదాపీఠం నిర్మించిన ఆరు అంతస్థులను తొలగించాలని పలువురు స్వామీజీలు డిమాండ్ చేశారు. తిరుమల గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో విశాఖశారదా పీఠంకు చెందిన మఠం నిర్మాణంలో 4అంతస్థులకు అనుమతినిస్తే ఆరు అంతస్థులు నిర్మించారని ఏపిసాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతితెలిపారు. ఆక్రమణలను కూల్చివేయాలన్నారు.

## సరసమైనధరలకు ఆహారపదార్థాలు విక్రయించాలి

-టిటిడి ఈఓ శ్యామలరావు



**తిరుమల, జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఇక్కడి హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల వ్యాపారులు నాణ్యమైన, సరసమైనధరలకు ఆహారపదార్థాలు అందించేలా చూడాలని టిటిడి ఈఓ జె. శ్యామలరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అధికారులతో సమీక్షించారు. .

## అసలే ఇరుకు రోడ్డు...మధ్యలో పూల కుండీలు

**శ్రీకాళహస్తి, జూన్ 28 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచించిన సంస్కరణలు ఇంకా ఊపందు కోలేదు. బదిలీలు ఊసే లేదు. ఇక భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన అంశాలను కూడా అధికారులు పట్టించుకోవటం లేదు. నాయకుడు మారినా ఆయన సూచనలు చేసినా అధికారుల తీరు మాత్రం మారలేదు. ఉదాసీనత వైఖరి విడనాడటం లేదు. భక్తులకు సదుపాయంగా ఉండాల్సిన దారుల్లో అడ్డంకులు కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఈ నేపథ్యంలో ఓం కార మఠం నుంచి జ్ఞాన ప్రసూనాంబ సదన్ వరకు చక్కటి సిమెంటు రోడ్డును నిర్మించారు. అయితే అందంగా కనబడటానికి రోడ్డు మధ్యంలో పూల కుండీలను ఏర్పాటు చేసారు. ఇది వాహనాల రాకపోకలకు అంతరాయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి భక్తుల సదుపాయం కోసం ప్రజాప్రతినిధి ఆదేశాలను ఆచరించాలని కోరుతున్నారు.

## రాచగున్నేరిలో వైద్యశిబిరం

**శ్రీకాళహస్తి రూరల్, జూన్ 28 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరిలో శుక్రవారం తిరుపతి స్విమ్స్ వైద్యశాల బృందాలు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో వైద్యపరీక్షలకు సంబంధించి మాజీ సర్పంచ్, పారిశ్రామిక వేత్త బొల్లినేని జగన్నాథం నాయుడు చొరవ చూపారు. గ్రామంలో పారిశుద్ధ్యం ప్రజారోగ్యానికి సంబంధించి ఆయన చొరవను పలువురు అభినందిస్తున్నారు. ఇక్కడ స్విమ్స్ మొబైల్ క్యానర్సర్ వైద్య శిబిరం వాహనంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఇక్కడ64 మంది మహిళలకుఉచితంగా క్యాన్సర్ వైద్య స్కానింగ్‌ను నిర్వహించారు.

## ఉద్యోగాల్లో పదవీ విరమణ సర్వసాధారణం : ఆర్డీవో

**తొట్టంబేడు, జూన్ 28 ప్రభాతవార్త :**

ఉద్యోగాల్లో పదవీవిరమణ సర్వసాధారణమని ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తొట్టంబేడు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మురళీరెడ్డి, విఆర్ఓగా పనిచేస్తున్న మురళీనాయుడుల పదవీవిరమణ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా తహశీల్దార్ శివరామసుబ్బయ్య, డిప్యుటీ తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, విశ్రాంత తహశీల్దార్ జయచంద్ర, శ్రీకాళహస్తి తహశీల్దార్ జనార్ధన్‌రాజు, డిప్యుటీ తహశీల్దార్ రూప్‌చంద్, ఆర్ఐ దివాకర్, ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నారాయణ, పలువురు సిబ్బంది హజరయ్యారు. ఈసందర్భంగా ఆర్డీవో రూప్‌చంద్ మాట్లాడుతూ ఉద్యోగాల్లో పదవీవిరమణ సర్వసాధారణమని విధి నిర్వహణలో ఆటుపోట్లును ఎదుర్కొని నేడు పదవీవిరమణ చేస్తున్న వారు సంతోషంగా ఉండాలని కోరారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో విఆర్ఓలు, గ్రామ సర్వేయర్లు, కుటుంబసభ్యులు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు కంప్యూటర్ ఆపరేటర్లు నాధముని, సురేష్, విఆర్ఏలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాం

**తొట్టంబేడు, జూన్ 28 ప్రభాతవార్త :**

సమస్యలను పరిష్కరించడంలో తాము ముందుంటామని ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియర్ కార్యదర్శి , ఏపి ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు సి. చెంచురత్నంయాదవ్ అన్నారు. శుక్రవారం తొట్టంబేడు మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వి. మురళీరెడ్డి, విఆర్ఓ మురళీనాయుడులు పదవీ విరమణ సందర్భంగా వీరిద్దరిని దుశ్శాలువ పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్ధతతో వ్యవహరించిన మురళీరెడ్డి, మురళీ నాయుడులును అభినందించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్యపరీక్షలు

**శ్రీకాళహస్తి, జూన్ 28 ప్రభాతవార్త :**

ప్రభుత్వ బాలికల వసతిగృహం-1 మరియు 1లో శుక్రవారం మెడికల్ క్యాంపున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లహరిని, పిహెచ్ఎన్ సంపూర్ణమ్మ, కె.సుధ, ఎఎన్ఎం ఎం.భారతీ, పిఎల్ హెచ్‌పి ఎం.మంజులాషా, సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధ్యక్షత హేమలతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ లహరిని మాట్లాడుతూ ప్రస్తుతం డయోరియా ప్రబలుతోందని ప్రతి ఒక్కరు కాచిచల్లార్చిన నీటిని తాగాలన్నారు. అనంతరం విద్యారుర్ధలకు ఆరోగ్య సూచికలు వివరించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరికిరావు

తొట్టంబేడు, జూన్ 28 ప్రభాతవార్త : గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరికిరావని వైద్యాధికారి సాయిపూజ తెలిపారు. మండలంలోని లింగమనాయుడుపల్లిలోని పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని తాగునీటి నీటి వనరులను పరిశీలించారు. అలాగే నీటది కాలుష్యం వల్ల ఏర్పడే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు నీటది కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఎంఎల్‌హెచ్ఓ పద్మ, ఎఎన్ఎం నాగరాజమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త గుడ్లూరు సుజాత, ఆశావర్కర్లు విజయ, నాగభూషణమ్మ, సుబ్బమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుచానూరులో శ్రీపద్మావతి కళావేదిక ప్రారంభం

**తిరుపతిరూరల్, జూన్ 28 ప్రభాతవార్త:**



తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీపద్మావతి కళావేదికను శుక్రవారం డిఇవో శేఖర్ ప్రారంభించారు. తిరుచానూరు జడ్పి స్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయరాలుగా పని చేస్తున్న ఎన్. భారతి తన స్వంత నిధులు రూ. 3లక్షల రుపాయాలు వెచ్చించి, విద్యార్థుల సౌకర్యార్థం కళావేదికను నిర్మించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ శేఖర్ మాట్లాడుతూ పదవీ విరమణ చేస్తున్న భారతి, ఏపిఎస్పీడిసిఎల్‌లో చీఫ్ జనరల్ మేనేజర్‌గా విరమణ పొందిన టి. హనుమత్ ప్రసాద్ దంపతులు తమ స్వంత నిధులతో కళావేదిక ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

**నగరి, జూన్ 28 ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసిన పీజీ ఎంకాం ప్రవేశ పరీక్షల ఫలితాల్లో నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బీకాం జనరల్‌లో 3వ సంవత్సరం చదువుతున్న ఎం.వి.గోపి రాష్ట్ర స్థాయిలో 49వ ర్యాంకు, జి.భాస్కర్(55)వ ర్యాంకు, మహేష్(148)వ ర్యాంకు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.వేణుగోపాల్ అభినందించారు. కళాశాల ఎంకాం కో-ఆర్డినేటర్ డా. పి.వేణుగోపాల్, బీకాం ఇన్‌చార్జి డా. డి.భాస్కర్, ఇ.గోపి, రెడ్డి నాయక్‌లు మాట్లాడుతూ బీకాం 3వ సంవత్సరం చదువుతున్న మరో 16 మంది విద్యార్థులు కూడా ఈ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అర్హత సాధించినందుకు వారిని అభినందించారు. ఈ కళాశాలలో బీకాం కంప్యూటర్స్, ఫైనాన్స్, బీబీఏ, డిగ్రీతో పాటు పీజీ ఎంకాం కోర్సు, పీహెచ్‌డీ రీసెర్చ్ సదుపాయం కూడా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అదే విధంగా ఎంఏ పొలిటికల్ సైన్స్‌లో టి.నందకుమార్ రాష్ట్ర స్థాయిలో 23వ ర్యాంకు, సి.తిరుమలయ్య 196వ ర్యాంకు, అర్థశాస్త్రంలో 193వ ర్యాంకు సాధించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లా సెట్ ప్రవేశ పరీక్షలో డి.మీనాక్షి, డి.మునిరూబిని, టి.తిరుమలయ్య ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. విద్యార్థులను, అధ్యాపకులను ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అభినందించారు.

## విద్యా సామగ్రి వితరణ

**వడమాలపేట, జూన్ 28 ప్రభాతవార్త:**



తల్లి జ్ఞాపకార్థంగా 25 వేల విలువ గల విద్యా సామగ్రిని విద్యార్థులకు వితరణగా అందజేశారు. వడమాలపేట మండలంలోని ఎస్‌వీపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన శ్రీనివాసవర్మ, యువశ్రీ దంపతులు శుక్రవారం 125 మంది విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, ఇతర సామగ్రి అందజేశారు. దాతల సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ప్రకాశం కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, రంగయ్య, దాతల కుటుంబ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆనందసూర్యకు అభినందనలు

**పుత్తూరురూరల్, జూన్ 28 ప్రభాతవార్త:**

2024లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కూటమి గెలుపుకు బ్రాహ్మణుల తరపున పొందిన మన బ్రాహ్మణ నాయకుడు ఆనందసూర్యకు అభినందనలు బ్రాహ్మణ సంఘం సభ్యులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంతో మంది బ్రాహ్మణులకు ఆర్థికంగా చేయూతనిచ్చి సహాయం చేశారని, కూటమి గెలుపు కోసం బ్రాహ్మణుల సంఘాలను ఏకతాటిపై దెబ్బ తిరుపతి, విజయవాడ, విశాఖపట్టణంలో సభలు జరిపి బ్రాహ్మణులను కూటమి గెలుపుకు ప్రోత్సహించారని తెలిపారు. ఆనంద సూర్యకి ఎమ్మెల్సీ కాని, టీటీడీ సభ్యుడిగా కాని ఏదైన మంచి పదవి ఇవ్వాలని తిరుపతి జిల్లా ఆర్‌బీఎస్ ప్రెసిడెంట్ అయిన సాయినాథరావుకి తెలిపారు.

## ప్రైవేటు పాఠశాల వద్ద ఫీజుల బోర్డు ఏదీ!

**సత్యవేడు, జూన్ 28 ప్రభాతవార్త:**

నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీ జరుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఏ తరగతికి ఎంత ఫీజు చెల్లించాలి, ఇతర వివరాలు పూర్తిగా బోర్డుల రూపంలో తెలియజేయాలని విద్యాశాఖ ప్రతి ఏడాది మొత్తుకుంటున్నా ఆ దిశగా చర్యలు లేవని మండల విద్యాశాఖ అధికారులు నాడు-నేడు పనులు, సమీక్షలు, నాడు-నేడు పనులకు కంకర, ఇతర వస్తువులు సరఫరా చేసే విషయాల్లో ఉండే శ్రద్ధ ప్రైవేటు పాఠశాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని తల్లిదండ్రులు వాపోతున్నారు. కొన్ని పాఠశాలలకు క్రీడా మైదానం కూడా లేవని, ఇరుకు గదుల్లో విద్యార్థులను ఉంచి ఇబ్బందులు పెడుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు విషయాలు కూడా ఆరా తీసే దిక్కేలేదని స్థానికులు వాపోతున్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**విజయపురం, జూన్ 28 ప్రభాతవార్త:**

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం ఎంపీపీ జమున అధ్యక్షతన జరుగుతుందనిఎంపీడీవోబ్రహ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు తప్పక హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మహారాజపురంలో పర్యటించిన గాలి భానుప్రకాష్

**విజయపురం, జూన్ 28 ప్రభాతవార్త:**



మండలంలోని మహారాజపురంలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ శుక్రవారం పర్యటించారు. శాసన సభ ఎన్నికల్లో విజయానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మహారాజపురం దళితవాడలో శరత్ గృహంలో నిర్వహించిన ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చినబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, నాయకులు బాలసుబ్రహ్మణ్యంరాజు, పురుషోత్తం, వెంకటేష్ యాదవ్, లోకేష్‌రాజు, డి.ఎస్.రాజు, కాటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా పారిశుధ్య చర్యలు

**విజయపురం, జూన్ 28 ప్రభాతవార్త:**



మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు శుక్రవారం పారిశుధ్య చర్యలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సామిరెడ్డి కండ్రిగ, పన్నూరు, విజయపురం, జగన్నాథపురం, కోసలనగరం గ్రామాల్లో పారిశుద్ధ్యం చర్యలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ బాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, జూన్ 28 ప్రభాతవార్త :**



మండలంలోని గంటావారిపల్లె పంచాయితీ కన్నికాపురంలో శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వియం. థామస్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచినీరు అందించే లక్ష్యంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగిందిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి, నియోజకవర్గం యువత అధ్యక్షులు గురసాల కిషన్‌చంద్, నాయకులు బట్టే చాణిక్య ప్రతాప్, విష్ణు రెడ్డి, గాలి బాబు నాయుడు, రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

**వెదురుకుప్పం, జూన్ 28 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్ వియం. థామస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంఅందజేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ శారద జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలు బడిలోనే వుండాలి..!

**చంద్రగిరి, జూన్ 28 ప్రభాతవార్త:**



బడిఈడు పిల్లలు బడిలోనే వుండాలని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ పెంచలయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో "నేను బడికి పోతా" కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డాక్టర్ వి.వి.సూర్యసాయి, ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, ఎంఈఓ-2భాస్కర్ బాబు, హెచ్ఎంవిజయ, సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారులు పుష్ప, రుక్మాంగద, తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాతలు ఉపాధ్యాయులే!



**తిరుపతి విద్య, జూన్ 28 ప్రభాతవార్త :** తిరుపతిలోని బైరాగపట్టెడలోని మహాత్మా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల నందు సుంకర ప్రభావతి సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ మురుగన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి. శేఖర్ విశిష్ట అతిథిగా, తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె. బాలాజీ అర్బన్ మండల ఎంఈఓ 2 బి భాస్కర్ నాయక్, స్థానిక వార్డు కార్పొరేటర్ తూకివాకం శాలిని మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాలిని మహేష్ రెడ్డి, మహేష్ రెడ్డి రామానాయుడు, పాఠశాలప్రధానోపాధ్యాయులు ఏ. వాసు, ఉపాధ్యాయులు బండి మధుసూధన్ రెడ్డి, రవికుమార్, ముని శారద పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## కేంద్ర మంత్రిని కలిసిన లక్ష్మీపతిరాజు

**పుత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త :**



కెబిఆర్ పురం పంచాయతీ రాజులకండ్రిగకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు, వ్యాపారవేత్త జి.లక్ష్మీపతిరాజు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఢిల్లీలో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం విశ్వ గురువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంటు వితరణ చేసిన లక్ష్మిపతిరెడ్డి

**రేణిగుంట, జూన్ 28 ప్రభాతవార్త:**



రేణిగుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి రోగుల సౌకర్యార్థం వేమాపురం సంజీవరెడ్డి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు, విప్పమానుపట్టెడ సర్పంచ్ లక్ష్మిపతిరెడ్డి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల మినరల్ వాటర్‌ప్లాంటును వెల్ఫేర్ సొసైటీ ద్వారా శుక్రవారం అందజేశారు. వాటర్ ప్లాంటు ఒక గంటకు వంద లీటర్ల నీటిని శుద్ధి చేయగలదని లక్ష్మిపతి తెలిపారు. ఆస్పత్రికి వస్తున్న రోగులు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను గుర్తించి తన తండ్రి దివంగతులు వేమారెడ్డి సంజీవరెడ్డి జ్ఞాపకార్థం వాటర్‌ప్లాంటును ఇచ్చామన్నారు. ఆస్పత్రి ప్రధాన వైద్యాధికారి ఛత్రప్రకాష్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, వర్కర్లు, సూపర్‌వైజర్లు లక్ష్మిపతిరెడ్డిని ఘనంగా సత్కరించారు.

## ఊంజల్‌సేవలో పద్మావతీదేవి అమ్మవారు

**నారాయణవనం, జూన్ 28 ప్రభాతవార్త :**



నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని, స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారిని ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## గతంలో మూసేసిన పాఠశాలలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కేవీబీ పురం, జూన్ 28 ప్రభాతవార్త:**



మండలంలోని కలెక్టర్ పంచాయతీలోని ఎస్ఎల్ పురం గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో గతంలోకొన్ని అనివార్య కారణాల వల్ల విద్యార్థులు లేరని నెపంతో మూసివేయడం జరిగింది. దీంతో గ్రామస్తులు వెంకట్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే ఆదిమూలం దృష్టికి తీసుకెళ్లి మాకు తప్పకుండా పిల్లలు ఉన్నారని కోరడంతో ఎమ్మెల్యే తక్షణం స్పందించి మండల విద్యాశాఖ అధికారులతో సంప్రదించి మండలంలో ఇంకెక్కడైనా పాఠశాలను మూసివేసి తక్షణం ప్రారంభించాలని కోరారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు స్వస్తి పలికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఎంతో కాలంగా మూతబడి ఉన్న పాఠశాలను పునఃప్రారంభించడంతో ఎమ్మెల్యేకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా ఎంఈవోలు లక్ష్మీపతి, రవికుమార్‌లు స్వర్ణ లింగేశ్వర పురం ప్రాథమిక పాఠశాలను 18 మంది విద్యార్థులతో అంగిర్ చెరువు పాఠశాలను 20 మంది విద్యార్థులతో ప్రారంభానికి సిద్ధం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు రామాంజులనాయుడు, జిల్లా రైతు నాయకుడు గోపినాథ్‌రెడ్డి, కేసులనాయుడు, వెంకటకృష్ణయ్య, వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌ల బాలాజీ, మాజీ ఎంపీపీ మనీ తదితరులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి, రవికుమార్, టీడీపీ నాయకులు రామాంజులనాయుడు, కనపర్తి గోపీనాథ్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి మునస్వామి యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, యువత అవసరం సురేష్‌రెడ్డి, సత్యవేడు నియోజకవర్గం యువత అధ్యక్షుడు రాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాదు, వెంకటకృష్ణయ్య, ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ కందస్వామి, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు పావని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మకు మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే

**కేవీబీ పురం, జూన్ 28 ప్రభాతవార్త:**

మండలంలోని ఆరె పంచాయతీ గ్రామంలో జరుగుతున్న గంగజాతరలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు ఈ అమ్మవారి ఆశీస్సులు కావాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు. ఆయనతో పాటు మండల నాయకులు రామాంజులనాయుడు, గోపినాథ్‌రెడ్డి, మునస్వామి యాదవ్, ఆరె పంచాయతీ తెలుగుదేశం పార్టీ యూత్ సాయి కృష్ణ, పలువురుప్రకాష్‌నాయుడు, రాజారాం, ప్రసాద్, జయరాంరెడ్డిలోని విందులకు ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## నేడు, రేపు మహతీలో ఏకపాత్రాభినయాలు

-సుబ్బరాజు నాట్య కళా పరిషత్ పిలుపు

**తిరుపతి హెల్త్, జూన్ 28 ప్రభాతవార్త :**



తిరుపతిలోని టిటిడి మహతి ఆడిటోరియంలో ఈ నెల 29, 30వ తేదీలలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఏకపాత్రాభినయాలు, బూడిద, పార్వతీ కళ్యాణం పద్య నాటకాలు ప్రదర్శిస్తామని సుబ్బరాజు నాట్య కళాపరిషత్ స్థాపకులు, కళాతపస్వీ, కోనేటి సుబ్బరాజు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మీడియా ముందు పాత్రదారులు శాంభోలు హరినాథ్, ఓ. చంద్రబాబు నాయుడు, గోపాల్ రావు, ముని సుబ్రమణ్యం తదితరులతో కలిసి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ రెండు రోజులు సాయంత్రం 7 గంటలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఈ నాటకోత్సవాలకు విచ్చేయనున్నారని తెలియజేశారు. వీరితో పాటు స్థానిక బిజెపి నేతలు నవీన్ కుమార్ రెడ్డి, గుండాల గోపినాథ్‌తో పాటు టిటిడి రిటైర్డ్ డిఇఓ చిన్నంగారి రమణ, టిటిడి జేఈయు వీరబ్రహ్మం, బై అండ్ సేవ్ మధు, గోల్కొండ వెంకటేష్ తదితరులు అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జయంతికి జరపాల్సిన ఈ నాటకోత్సవాలను ఎలక్షన్ రావడం వలన ఇప్పుడు జరుపుతున్నామని వివరణ ఇచ్చారు.

## పెండింగ్‌లో ఉన్న జీతాలు కోసం కలెక్టర్‌కు వినతి



**నగరి, జూన్ 28 ప్రభాతవార్త:** నగరి ఏరియా ఆస్పత్రిలో పని చేసే కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని శుక్రవారం ఆస్పత్రికి విజిట్‌కి చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ నాయకుడు బాషా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గత ఆరు నెలలుగా మాకు జీతాలు ఇవ్వలేదంటూ మా కుటుంబాల పోషణ భారంగా ఉంది. పిల్లలు చదువులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, సంబంధించిన కాంట్రాక్టర్‌ని జీతాలకు సంబంధించి ఫోన్‌లో మాట్లాడినా స్పందించడం లేదని వారు తెలిపారు. జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లినా మాకు వేతనాలు ఇవ్వలేదని, మీరు చొరవ తీసుకుని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆస్పత్రుల్లో పని చేసే శానిటేషన్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలు ఇప్పించి మా కుటుంబాలను ఆదుకోవాలని కలెక్టర్‌ని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ రెండు వారాల్లోపు జీతాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీఐటీయూ పట్టణ నాయకులు బాషా, శేఖర్, రాజేష్, ఆస్పత్రి శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నగోమి ఉష, సుమతి, చంద్రమ్మ, సహాయమ్మ రాజేశ్వరి, మల్లికమ్మ, మునికృష్ణయ్య, రాజశేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

## నయీమ్ సేవలు అభినందనీయం

**గూడూరు, జూన్ 28 ప్రభాతవార్త :**

చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ సేవలు అభినందనీయమని బీజేవైఎం రాష్ట్ర నాయకులు గిద్దలూరు మనోజ్ కుమార్ అన్నారు. గూడూరు పట్టణ హాస్పిటల్ రోడ్డులో ఉన్న ఆల్ ఇస్లాం పవర్ టూల్స్ షాపు వద్ద శుక్రవారం జనసేన నాయకుడు, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ 60 మంది పేద పేదలకు బిరియానీ ప్యాకెట్లు గిద్దలూరు మనోజ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇస్లాం పవర్ టూల్స్ షాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I,**Kanyamadugu Roja Rani,** (old Name) R/o, 6-199, Nehru Street, Aragonda, Thavanampalle, Chittoor Dt Ap. I Have Changed My Sur as **SAKIREVU PALLI ROJA RANI** (New name), W/O KANNEMADUGU PRASAD.

I, **Sanikommu Thirupataiah,** (old Name) R/o, 4th Ward, Sree Balaji Enclave, Podili Road, Darsi, Prakasam Dt Ap. I Have Changed My Name as **SANIKOMMU THIRUPATHI REDDY** (new name), S/O SANIKOMMU VENKATAIAH.

I,**Thaluru Ravichandran Sandeep Athreya**, (old Name) R/o,6-1-1,Sudha Nilayam, Dhanalakshmi Nagar,Avilala, Tirupati Dt Ap. I Have Changed My Sur as **RAVICHANDRAN SANDDEP ATHREYA** (New name), S/O VENKATARAMAN RAVICHANDRAN.

I, **Venkatraman Ravichandran,** (old Name) R/o, 6-1-1, Sudha Nilayam, Dhanalakshmi Nagar,Avilala, Tirupati Dt Ap.I Have Changed My Sur as **VENKATARAMAN RAVICHANDRAN** (New name), S/O R VENKATRAMAN

# కదలుతున్న ఆపాచి పరిశ్రమ ఏర్పాటు

## -భూములను పరిశీలించిన కలెక్టర్

**శ్రీకాళహస్తిరూరల్, జూన్ 28 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తి మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన పారిశ్రామిక వేత్తలు ముందడుగు వేస్తున్నారు. ఏడాది క్రితం మండలంలోని ఇనగలూరు వద్ద అపాచి పరిశ్రమ ఏర్పాటుకు హంగామాగా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేసారు. వేల కోట్ల పెట్టుబడులతో వేలాది మందికి ఉపాధి కల్పించబడుతుందని ప్రకటించారు. అయితే తరువాత ఈ పరిశ్రమ గురించి పట్టించుకోలేదు. పారిశ్రామిక వేత్తలు కూడా పునాది రాయి వేయించుకొని తరువాత ముందుకు రాలేదు. ప్రభుత్వం మారటం, యువతకు ఉద్యోగవకాశాలంటూ ప్రకటించటంతో పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తిరుపతి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యాన చంద్ర ఆపాచి భూములకు సంబంధించిన స్థలాలను ఇక్కడ వివాదాస్పదంగా మారిన రైతుల ఆరోపణలను ఆకస్మికంగా తనికీ చేసారు. శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు వద్ద ఆపాచి పరిశ్రమ స్థాపనకు సుమారు 309 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. రూ. 8వందల కోట్లు కేటాయించారు. ఇక్కడ పరిశ్రమ స్థాపనతో వేలాది మంది చుట్టుపక్కల గ్రామాల వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని భావించారు. ఈ మేరకు అప్పటి ముఖ్యమంత్రిచే శంకుస్థాపన చేయించారు. తరువాత ఏర్పాటును గాలికి వదిలేసారు. స్థానిక శాసనసభ్యుడు కూడా పట్టించుకోలేదు. దీనికి సంబంధించి 11 మంది రైతులకు సంబంధించిన భూవివాదం చోటు చేసుకుంది. రైతులు 27.95 ఎకరాల భూములకు సంబందించిన రైతులు కోర్టునాశ్రయించారు. ఈ భూములకు సంబంధించి గతంలో 11 మంది చుట్టుపక్కల గ్రామాల వారికి భూములు కేటాయించారు 2014లో రైతులుకు ఇచ్చిన పట్టాలను స్థానికేతరులని రద్దు చేసారు. 2022లో ఇక్కడ ఆపాచి వారికి 309 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఇందులో తమ భూములున్నాయని కోర్టులో వివాదం ఉందని అభ్యంతరం చెప్పారు. ఈ వివాదాలను పరిష్కరించి పూర్తి స్థాయిలో తమకు అందించాలని అపాచి నిర్వాహకులు కలెక్టర్‌ను అభ్యర్థించగా శుక్రవారం పరిశీలించారు.

**సమస్య పరిష్కరించండి:**

శ్రీకాళహస్తిమండలం ఇనగలూరు వద్ద ఆపాచి పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి రైతుల వివాదాలను పరిశీలించిన ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ వెంటనే సమస్యను పరిశీలించి పరిష్కరించుటకు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డికి ఆదేశించారు. రైతులతో చర్చించారు. ఇక్కడ పరిశ్రమ ఏర్పడితే 12వేల మందికి ఉపాధి అవకాశం వస్తుందని 15 నెలల్లో పూర్తి కావాల్సిన పరిశ్రమ ఇప్పటి వరకు భూసమస్యలను పరిష్కరం కాలేదు. వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కోరారు.

## వైభవంగా ఉత్తర గోగ్రహణం

**వెదురుకుప్పం, జూన్ 28 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని చవటగుంట మహాభారత వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉత్తర గోగ్రహణం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఆలయం శుద్ధి చేసి మూలవిరాట్, ఉత్స వమూర్తులను వివిధ అభిషేకాలు, పూజలు నిర్వహించి పట్టు వస్త్రలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించి పురోహితులు మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో పూజలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో అర్జునుడు పాండవులు జమ్మి వృక్షంలో దాచిన ఆయుధాలు తీసి పూజలు చేపట్టడం, ఆవులను మలించే కార్యక్రమం అద్భుతంగా ప్రదర్శించారు. అర్జునుడు, ఉత్తర కుమారుల వేషాదారులు ఉత్తర గోగ్రహణం కార్యక్రమ ఉభయదాతలు పాలకుంటచేనుకు చెందిన నలిపి రెడ్డి కృష్ణా రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరసింహా రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, మోహన్ రెడ్డిల ఇంటికి చేరుకుని అర్జున ఉత్సవ విగ్రహంతో వెళ్ళి ప్రత్యేక పూజ నిర్వహించి అక్కడి నుంచి ఆలయ ప్రాంగణం చేరుకుని పూజలు చేపట్టి గోవుల మరలింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పేట నీరాజరాధాకృష్ణారెడ్డి, కార్య నిర్వహకులు కృష్ణా రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, హరినాధ రెడ్డి, జీవన్‌బాబు, నరసింహ రెడ్డి, ఆనంద రెడ్డి, జయరాం, పురోహితులు గౌరీశంకర్, పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ తట్టుకునే చిరుధాన్య వంగడాలు తయారీ

**తిరుపతిరూరల్, జూన్ 28 ప్రభాతవార్త:**



వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చీడపీడలను తట్టుకేనే చిరుధాన్య పంట వంగడాలను తయారు చేయాలని న్యూఢిల్లీ ఐసిఎఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్‌రాజ్ శర్మ సూచించారు. అఖిల భారత చిరుధాన్యాల పరిశోధనపై రెండో రోజు సదస్సు శుక్రవారం తిరుపతిలోని పశువైద్య విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ప్రారంభమైంది. చిరుధాన్య పంటల ఉత్పాదకత పెంచడానికి తద్వారా ఆహార భద్రత, పోషక భద్రతను సాధించే దిశగా జరిగిన సమావేశంలో గత సంవత్సరంలో దేశ వ్యాప్తంగా చిరుధాన్య పంటలలో జరిగిన పరిశోధన ఫలితాలను విశ్లేషించడంతో పాటు రాబోవు సంవత్సరంలో చేపట్టబోయే కార్యాచరణ గురించి విపులంగా చర్చించారు. దేశ వ్యాప్తంగా వివిధ వాతావరణ వ్యవసాయ మండలాలలో చీడపీడలను తట్టుకుని అధిక దిగుబడితో పాటు అధికపోషక విలువలను కలిగిన రకాలను, వంగడాలను వివిధ రాష్ట్రాలలో సాగుకు సిఫారస్సు చేసారు. ఈ సమావేశంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ శారద జయలక్ష్మి, ఐసిఎఆర్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె. ప్రధాన్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ పి.వి.సత్యనారాయణ, జాతీయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి, ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ మధుసూధన్ డాక్టర్ సుమతి, డాక్టర్ కె.జాన్, ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ దేవకి, డాక్టర్, కదిరి మోహన్ పాల్గొన్నారు.

## తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**తిరుపతిరూరల్, జూన్ 28 ప్రభాతవార్త:**

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానికి ఆలయ సిబ్బంది ప్రత్యేక ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాని అమ్మవారికి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఆశీర్వాద మండపం వద్ద వేద పండితులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.

## గ్రామాల సమస్యలు పరిష్కరించండండి: ఎమ్మెల్యే

**నిండ్ర, జూన్ 28 ప్రభాతవార్త :**



గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశం యంపిపి దీపాజలంధర్‌రాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు గ్రామాలలో పర్యటించి రోడ్డులు, తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు వంటి సమస్యలును గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే, చిత్తూరుజిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ దృష్టికి తీసుకొని వెళ్ళగా వారి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి వాటిని తొందరగా పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకుంటానని భరోసా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో యంపిడిఓ భవానీ, తహాశీల్దారు నాగమణి, వ్యవసాయాధికారి తులసిరామ్, ఎఇలు వీరభద్రం, మండల విద్యా శాఖాధికారి శ్రీధర్‌రాజు, ఎపియం చంద్రకళ, ఎఓ వేణు, యంపిటిసిలు రెడ్డివారి భాస్కర్‌రెడ్డి, దుర్గాదేవి, శుభరామ్, విజేష్, కో ఆప్షన్ మెంబరు అనిల్, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శిలు, విఆర్‌ఓలు, మండల అధికారులుపాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ పులివర్తి సుడిగాలి పర్యటన



**చంద్రగిరి, జూన్ 28 ప్రభాతవార్త:** చారిత్రాత్మక చంద్రగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూ పరిశీలనలో ఎంఎల్‌ఏ పులివర్తి నాని శుక్రవారం మధ్యాహ్నం సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో భాగంగా చంద్రగిరికి చేరుకున్న ఆయన ముందుగా చంద్రగిరి-శ్రీనివాస మంగాపురం సమీపంలోని హథిరాంజీ మఠంకు చెందిన భూములు శ్రీవారి భక్తులకు విశ్రాంతి భవనాలు నిర్మించేందుకు అనువైనవిగా గుర్తించారు. అదేవిధంగా ఇక్కడ మఠం భూమిలో నిర్మాణాలను పరిశీలించిన ఆయన ఆరా తీయడంతో చెవిరెడ్డి కుటుంబం ఆక్రమించినట్లు అక్కడేవున్న పార్టీ నాయకులు వివరించారు. ఇక్కడి నుండి స్వర్ణముఖీ నది పరివాహక ప్రదేశంలోని శ్మశానవాటికలో గోవిందధామం నిర్మించేందుకు పరిశీలించారు. శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి కొండచుట్టు ఉత్సవాల అనంతరం తోటోత్సవం నిర్వహించే కొత్తపేటలోని బ్రహ్మంగారి ఆలయం వద్దకు చేరుకుని ఆలయ కోనేరు పరిశీలించిన ఆయన కోనేటిని ప్రక్షాళన చేయాలని ప్రతిపాధనలకు ఆదేశించారు. ఎంజి బ్రదర్స్ లే అవుట్‌లోని 2 ఎకరాల పార్క్ స్థలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. చంద్రగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయ ఉద్యోగులు, డాక్యుమెంట్ రైటర్లతో సమావేశమైన ఆయన ఎంఎల్‌ఏ పేరిట అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రస్తుతం ఎంఎల్‌ఏ చెవిరెడ్డి కాదనీ, ఇకపై అక్రమ వసూళ్ళకు సంబందించి తనకు ఫిర్యాదులు వస్తే సహించేదిలేదని తేల్చిచెప్పారు. కాగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో గతుకుల మయమైన శ్రీనివాస మంగాపురం-చంద్రగిరి మార్గాన్ని వెంటనే మరమత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో శుక్రవారం ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డు మరమత్తు పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ మారుతి, ఎంపిడిఓ డాక్టర్ వి.వి.సూర్యసాయి, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయాల్, నాయకులు గౌస్‌భాషా, సక్కుర్‌ధనంజయ రెడ్డి, ఏజి పల్లి బాల, పులికంటి మోహన్ రెడ్డి, శానంబట్ల తులసిరెడ్డి, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, యల్లప్పరెడ్డి, గురునాధం, ఏఈ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి:కలెక్టర్

**నగరి, జూన్ 28 ప్రభాతవార్త:**



నగరి ప్రాంతీయ ఆస్పత్రికి వచ్చే రోగులకు విలువైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరి ప్రాంతీయ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరి ఏరియా ఆస్పత్రికి వైద్య సేవలు నిమిత్తం వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలు అందించాలన్నారు. దీంతో పాటు ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణను పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. ఇందుకు క్షేత్ర స్థాయిలో గల ఏఎన్ఎంలు గర్భిణీల ఆరోగ్య స్థితిగతులపూ పూర్తి అవగాహన ఏర్పరచుకుని వారికి అవసరమైన పూర్తి వైద్య సేవలుసకాలంలో అందించాలన్నారు. మాతాశిశు సంరక్షణలో భాగంగా సీసీ మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ నిధుల కింద పేదవారికి చేయవలసిన రక్త పరీక్షలు చేసేందుకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయాలన్నారు. చంటి పిల్లలకు అవసరమైన మందులను ఆస్పత్రిలో అందుబాటులో ఉంచాలన్నారు. బ్లడ్ స్టోరేజీ సెంటర్‌ని త్వరితగతిన బ్లడ్ బ్యాంకుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మెడికల్ సూపరింటెండెంట్ డా. ప్రభావతి, ఆర్ఎంవో డా. కార్తీకేయన్, డాక్టర్లు, ల్యాబ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిటిడిలో భారీ మొత్తంలో నిధులు వ్యయంపై

**అన్నీ అనుమానాలే!**

**-విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తులో తేలనున్న అక్రమాలు**

**తిరుపతి, జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:**



ధార్మికసంస్థ టిటిడిలో పెద్దమొత్తంలో పలు రకాల అభివృద్ధి పనుల పేరుతో మంజూరైన నిధులు, టెండర్‌లు ఆమోదించడం, విడుదల చేసిన డబ్బులు పక్కదారిపట్టాయనే ఆరోపణలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దర్యాప్తులో అక్రమాలు వెలుగుచూడను న్నాయనేది టిటిడిలో గుప్పుమంటోంది. ఇప్పటికే జిల్లాకు చెందిన మంత్రి ఒకే లేఖపై 58మందికి దర్శనాలు మంజూరుచేయించుకోవడం అక్రమాల బాగోతం విజిలెన్స్ దర్యాప్తులో వెలుగుచూడటంతో ఇంకా అవినీతిఅక్రమాలు ఏం ఉన్నాయనేది లోతుగా ఆరా తీయనున్నారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో తిరుమలేశుని దర్శనాల దందా జరిగిందని అధికర కూటమి నేతలు ఆరోపణలు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేవించడంతో రెండురోజులు ఈ శాఖ ఉన్నతాధికారుల విచారణలో శ్రీవాణి ట్రస్ట్ నిధులు వినియోగంలో అక్రమాలు జరిగాయని, ఓ సేవాసంస్థ భాగస్వామ్యం పై కూడా విచారణ సాగనుందని తెలుస్తోంది. ఎక్కడెక్కడ ఆలయాలు నిర్మించారు, ఏఏ ఆలయాలకు ధూపదీపనైవేద్యాలకు నెలకు 5వేల రూపాయలు చెల్లిస్తున్నారు అనే ఆధారాలు మరింతగా సేకరించి, వీటిల్లో అక్రమాలు, అవినీతి జరిగిందనే కోణంలో ఆరా తీస్తున్నారు. కాటేజీల మరమ్మతులు నిధులు కూడా సద్వినియోగం చేయలేదా?అనే అనుమానాలు ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇంజనీరింగ్ విభాగం అధికారులు నుండి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అనేక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. మొత్తంమీద మరికొద్దిరోజులు ఈ తతంగం ఎంతవరకు తీసుకెళుతుందనేది సంచలనంగా మారింది.

## తిరుమల స్థానికులకు అందుబాటులో ఉంటా

**-తాగునీటి కొళాయిలు ఏర్పాటుచేస్తా -ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుమల, జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:**

దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామిని నమ్ముకుని కొండపై స్థిరపడిన, వ్యాపారాలు చేసుకుని బాలాజీనగర్‌లో నివాసముం టున్న స్థానికుల సంక్షేమా నికి తనవంతు కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేస్తానని, రెండవదిగా బాలాజీనగర్ అటవీప్రాంతంలో ఉండటంతో చుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేసేలా అధికారులు ప్రతిపాదనలు సిద్దంచేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో చర్చించి తిరుమల వాసులకు అన్ని మంచి జరిగేలా చూస్తానని అన్నారు. శుక్రవారం ఉదయం టిటిడి రెవెన్యూ, ఇంజనీరింగ్, విజిలెన్స్ శాఖల అధికారులు, జనసేన పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు.

## ఎస్వీయూ ఉపకులపతి రాజీనామా!

**తిరుపతి విద్య, జూన్ 28 ప్రభాతవార్త :**

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి పదవికి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం రాజీనామా సమర్పించారు. తన రాజీనామా పత్రాన్ని గవర్నర్, ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ కార్యదర్శికి పంపినట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. ప్రభుత్వం ఆమోదించిన తర్వాత తదుపరి వీసీని నియమిస్తారో అని విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. తిరుపతి వేదిక్ విశ్వవిద్యాలయం, కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతులు, రిజిస్ట్రార్లను కూడా రాజీనామాలు సమర్పించాల్సిందిగా రాష్ట్ర విద్యా శాఖ నుంచి మౌఖిక ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. అయితే వారు ఇప్పటివరకు తమ రాజీనామాలు సమర్పించలేదు.

***ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా చంద్రయ్య బాధ్యతలు స్వీకరణ :***

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా బి. చంద్రయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న భౌతిక శాస్త్ర విభాగపు ఆచార్యులు ఓఎండి హుస్సేన్ రాజీనామా చేయడంతో ఆస్థానం ఖాళీ ఏర్పడింది. యూనివర్సిటీలోని యూజీసీ విభాగంలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఎంతో కాలంగా పరిపాలన అనుభవం కలిగిన బి. చంద్రయ్యకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి ఇంచార్జి రిజిస్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన యుజిసి విభాగంలో జాయింట్ రిజిస్ట్రార్ బి. చంద్రయ్యకు ఇన్చార్జి రిజిస్ట్రర్‌గా పదోన్నతి లభించడం పట్ల బోధన, బోధనేతర ఉద్యోగులు, అకాడమీక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసు

## - నిందితుడికి 24 సంవత్సరాల జైలు శిక్ష

**చిత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త:**

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 24 సంవత్సరాలు జైలు శిక్షను విధిస్తూ చిత్తూరు 9వ అడిషనల్ జిల్లా కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. 2014 సంవత్సరంలో నమోదైన ఈ కేసు పూర్వపరాలను విచారించిన చిత్తూరు 9వ అడిషనల్ జిల్లా కోర్టు జడ్జి శాంతి ఈ మేరకు తీర్పు వెల్లడించారు. 2014 సంవత్సరం జులై 5వ తేదీ గుడుపల్లి మండలం సాలచింతనపల్లి గ్రామంలో ఓ మైనర్ బాలిక('14) అదే గ్రామంలో చదువుతోంది. ఆ మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన సి.దేవరాజ్(26) బాలిక ఇంటి నుండి స్కూల్‌కు వెళ్తున్న సమయంలో



బాలికను తాను స్కూల్ వద్ద దింపుతానని మాయమాటలు చెప్పి ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్ళి బాలికపై అత్యాచారం చేసి అక్కడి నుండి పారిపోయాడు. అనంతరం ఇంటికి వెళ్ళిన బాలిక ఆమె తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో బాలికను గుడుపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళి ఫిర్యాదు చేశారు. అప్పటి గుడుపల్లి ఎస్ఐ చంద్రమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కేసులో అప్పటి కుప్పం రూరల్ ఇన్స్‌పెక్టర్ కె.వేణుగోపాల్‌ను విచారణ అదికారిగా నియమించారు. ఈ మేరకు నిందితుడు సి.దేవరాజ్‌ను అరెస్టు చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు చిత్తూరు కోర్టులలో విచారణకు వచ్చిన ఈ కేసు పూర్వపరాలను విచారించిన జడ్జి శాంతి నిందితుడు సి.దేవరాజ్‌కు 24 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

## కోట జామీయా మసీదు కమిటి అధ్యక్షులుగా ఆలీఆహ్మాద్

**కోట, జూన్ 28 ప్రభాతవార్త :**



కోటలోని జామీయా మసీదు నూతన కమిటి అధ్యక్షులగా కోట కు చెందిన షెక్. ఆలీఅహ్మాద్‌ను ప్రభుత్వం నియమించిందని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్.జలీల్ ఆహ్మాద్ తెలిపారు. ఆయన శుక్రవారం కోటలో విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వక్స్ బోర్డు ఆధ్వర్యంలో ఈ జామీయా మసీదు కమిటి నియామకం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముందుగా అధ్యక్షులు షెక్. అలీఆహ్మాద్, జలీల్ ఆహ్మాద్‌లు గూడూరు శాసన సభ్యులు పాశం సునిల్ కుమార్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కమిటి సెక్రటిరీగా జావిద్‌బాష, ట్రెజర్ మాబాష, కమిటి సభ్యులుగా కరీముల్లా, మోహిదీన్, నౌషాద్, సునిల్‌బాష, ఆహ్మాద్‌బాష, అబుల్ వహిద్‌ను ఎన్నుకోవడం జరిగిందని జలీల్ ఆహ్మాద్ తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి : ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట, జూన్ 28 ప్రభాతవార్త :**



సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక సత్యసాయి కల్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గ అధికారుల సమీక్షలో ఆమె పాల్గొన్నారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా కుంటుపడిన అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలని ఆమె కోరారు. ముఖ్యంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ముందంజలో ఉండాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని సవాల్‌గా తీసుకొని తమ కుమార్తె విజయశ్రీ పనిచేస్తుందని అన్నారు. నిలిచిపోయిన మంగళంపాడు మంచినీటి ప్రాజెక్టు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తిరిగి ప్రారంభించేందుకు చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. అభివృద్ధి పనులకు అధికారుల సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తీసుకొని అభివృద్ధి చేస్తామని తెలిపారు. సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్‌అండ్‌బి రోడ్డును తక్షణమే మరమ్మతులు చేయాలని కోరారు. కాళంగి గ్రాయను నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేసేందుకు ముందుకు రావాలన్నారు. పట్టణంలో అండర్ డ్రైనేజి, ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి శాఖకు చెందిన అధికారులను అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రముని, తహాశీల్దార్ గోపాలకృష్ణ, టిడిపినేతలుఆకుతోట రమేష్, శ్రీవాణి, పలువురు టిడిపి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలమనేరు ఆర్టీసి డిపో నిర్మూలనకు గత ప్రభుత్వం యత్నం

**-పలమనేరు డిపో అభివృద్ధికి కృషి చేస్తాం-ఎమ్మెల్యే అమరనాథరెడ్డి**

**పలమనేరు, జూన్ 28ప్రభాతవార్త:**



పలమనేరు ఆర్టీసి డిపోను నిర్మూ లన చేసేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించిందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలమనేరు లో 1979లో తొలిసారి ఆర్టీసి డిపో ప్రారంభించారని, అప్పటి నుండి పలు రకాల అభివృద్ధి చెంది రాష్ట్రంలోని అధిక ఆధాయం కలిగిన డిపోగా పేరును పలమనేరు డిపో సాధించిందన్నారు. 2021లో పలమనేరు ఆర్టీసి డిపోలో 84 బస్సు సర్వీసులు ఉంటే గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సుమారు 20 బస్సులను పుంగనూరుకు తరలించారని, కుప్పం డిపోకు చెందిన 13 బస్సులను పలమనేరు తరలించారని తెలిపారు. పలమనేరు ఇరు రాష్ట్రాలకు వేలాది ప్రయాణికులు బస్సులలో ప్రయాణిస్తుంటారని అలాంటి డిపోలోని బస్సులను ఆప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో డిపో ఏర్పాటు కావడంతో ఆయన నూతన బస్సులను ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేయకుండా పలమనేరు డిపో బస్సులను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయితే పలమనేరు డిపోకు కుప్పం నుండి తరలించిన బస్సులను తిరిగి కుప్పంకు తీసుకువెళ్లడం జరిగిందని దీంతో ప్రస్తుతం పలమనేరు డిపోలో 47 బస్సు సర్వీసులు ఉన్నాయని తెలిపారు. దీనిపై సమందిత అధికారులతో సమీక్షించి స్థానిక ఆర్టీసి డిపో అభివృద్ధికి కృషి చేసి స్థానిక డిపోకు పూర్వవైభవం తీసుకువస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పపల్లకిపై కోదండరాముని వైభవం : కిక్కిరిసిన భక్తజనం

**తవణంపల్లె, జూన్ 28 ప్రభాతవార్త:**



మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరాముల వారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీసీతాలక్ష్మణ సమేతుడైన కోదండరాముడు పుష్పపల్లకిపై టి.పుత్తూరు గ్రామ పురవీధులలో విహరిస్తూ భక్తులకు వీనుల విందు చేశారు. ఆలయంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా స్వామివారికి శుక్రవారం పుష్పపల్లకి సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి టి.పుత్తూరు యూత్ ఉభయదారులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఉదయం తిరుమంజనం, పాలాభిషేకం నిర్వహించగా సాయంత్రం ఊ ంజల్‌సేవ నిర్వహించారు. అలాగే రాత్రి శ్రీసీతా లక్మణ సమేతుడైన శ్రీకోదండరాముడు సర్వాలంకృతుడై అర్చక స్వాముల పూజలందుకున్న అనంతరం రంగురంగుల విద్యుద్దీపాలు, వివిధరకాల పరిమళ పుష్పాలతో భారీ ఎత్తున ఏర్పాటు చేసి మిరమిట్లు గొలిపే రీతిలో దేధీప్యమానంగా అలంకరించిన పుష్పపల్లకిపై అధిరోహించి మంగళవాయిద్యాలు, పలురకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ టి.పుత్తూరు గ్రామ పురవీధులగుండా ఊరేగుతూ భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈఉత్సవాన్ని తిలకించడానికి వచ్చిన అశేష భక్తజనం నారికేళ కర్పూర హారతులతో స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర మ్మకర్త పి.సిద్దేశ్వరరెడ్డి, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## సకాలంలో రేషన్ సరుకులు అందించాలి : కలెక్టర్

**పుత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త :**



లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరుకులు అందించాలని తిరుపతి కలెక్టర్ ధ్యాన్‌చంద్ర ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పౌరసరఫరాల సంస్థ గోదామును ఆయన తనిఖీ చేశారు. రికార్డుల పరిశీలన అనంతరం జూలై నెల సరుకులను సకాలంలో పంపిణీ చేయాలని తెలిపారు.